RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in




హైదరాబాద్ 16 ఆగస్ట్ 2026 ఆదివారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:22 | సంచిక:68

# ఒకవైపు సంక్షేమం మరోవైపు అభివృద్ధి సాధించాలన్న సంకల్పంతో ముందుకు వెలుతున్నాం

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధిగడిచిన రెండున్నరేండ్ల ప్రజా పాలనలో తెలంగాణ పునర్నిర్మాణానికి బలమైన పునాదులు వేశాం. భవిష్యత్తు తెలంగాణ నిర్మాణాన్ని మరింత వేగంగా ముందుకు తీసుకెళ్తాం. ఈ రెండున్నరేండ్లలో ప్రజా ప్రభుత్వం సాధించిన ప్రతి విజయంలో ప్రజలు, ఉద్యోగుల భాగస్వామ్యం ఉంది.

ఇక ముందు కూడా భగవంతుడి ఆశీస్సులు, మీ అందరి సహకారంతో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేసుకుందాం. తెలంగాణను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుదాం" అని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పిలుపునిచ్చారు.

80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి గారు గోల్కొండ కోటలో జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. నిరుపేదల ఆర్థిక పురోగతికి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు ఒక స్పష్టమైన దార్శనికతతో విధ్వంసమైన తెలంగాణను పకడ్బంధీ ప్రణాళికలతో వికాసంవైపు నడిపించడానికి తీసుకున్న కార్యక్రమాలను ముఖ్యమంత్రి గారు తన సందేశంలో సమగ్రంగా వివరించారు."గడిచిన 32 నెలల్లో ప్రజా ప్రభుత్వం సంక్షేమంతో నాలుగు కోట్ల ప్రజలకు భరోసా ఇచ్చింది. అన్ని రంగాల్లో అభివృద్ధిని వేగవంతం చేసింది. సామాజిక న్యాయంలో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంది. ప్రపంచ పెట్టుబడులను ఆకర్షించింది. భవిష్యత్తు ఆర్థిక వ్యవస్థకు అవసరమైన మౌలిక సదుపాయాలు, సాంకేతికత, నైపుణ్యాలపై బలమైన పునాదులు వేసింది. సాధించిన విజయాల పునాదిపై తెలంగాణను మరింత ఉన్నతస్థాయికి తీసుకెళ్లే బృహత్తర సంకల్పమే తెలంగాణ రైజింగ్-2047.ఈ 32 నెలల కృషి ఇప్పుడు ఫలితాల్లో కనిపిస్తోంది. ఆర్‌బీఐ తాజా గణాంకాల ప్రకారం 2025-26లో మన రాష్ట్ర తలసరి ఆదాయం రూ. 4,18,931. దేశ తలసరి ఆదాయంతో పోలిస్తే తెలంగాణ తలసరి ఆదాయం దాదాపు 91 శాతం అధికంగా ఉంది. మన ఆర్థిక వ్యవస్థ బలాన్ని చాటిచెప్పే గొప్ప విజయం ఇది.

మిగతా 2 లో

# స్మార్ట్ రేషన్ కార్డు కేవలం కాగితం కాదు.. పేదల ఆకలి తీర్చే ఆత్మగౌరవం

## పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 15(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా: సంగారెడ్డి/స్మార్ట్ రేషన్ కార్డు కేవలం ఒక కాగితం కాదని, పేదల ఆకలి తీర్చే ఆత్మగౌరవానికి ప్రతీక అని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అన్నారు,శనివారం సంగారెడ్డి లోని అంబేద్కర్ స్టేడియం గ్రౌండ్స్ లో నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొని లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు నిత్యావసర సరుకులు అందించేందుకు రేషన్ షాపులను ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు,ఇందిరమ్మ రాజ్యంలో ఏ ఒక్క పేదవాడు ఆకలితో అలమటించకూడదన్నదే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబానికి నాణ్యమైన సన్నబియ్యం అందిస్తున్నామని తెలిపారు. సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, ఆరోగ్యశ్రీ వంటి సంక్షేమ కార్యక్రమాలపై ప్రతిపక్షాలు మాట్లాడుతున్నాయని, అయితే పేదల సంక్షేమం కోసం గతంలో వారు ఏం చేశారో ప్రజలు ఆలోచించాలని అన్నారు,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కరెంటు ఉండదని గతంలో విమర్శలు చేసిన వారు ఇప్పుడు వాస్తవాలను చూడాలని అన్నారు. రాష్ట్రంలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని పేర్కొన్నారు. సన్నధాన్యం సాగును ప్రోత్సహించేందుకు క్వింటాల్‌కు రూ.500/- బోనస్ అందిస్తున్నామని తెలిపారు. రైతు భరోసా మొత్తాన్ని పెంచి ఏడాదికి రూ.12 వేల చొప్పున అందిస్తున్నామని, ఇప్పటివరకు రూ.36 వేల కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేశామని చెప్పారు.

మిగతా 2 లో

# ఖమ్మం పరేడ్ గ్రౌండ్ లో 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.

## పతాకాన్ని ఎగురవేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు.





ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆగస్టు 15 ప్రజాబలం:ఖమ్మం పరేడ్ గ్రౌండ్లో భారత్ దేశపు 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క హాజరై పోలీస్ గౌరవ వందన స్వీకరించారు.

ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి పౌరుడికి సమాన హక్కులు, స్వేచ్ఛ, న్యాయం కల్పించే ప్రజాస్వామ్య పాలన అందించడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. మహనీయుల త్యాగాల స్ఫూర్తితో 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు.

ఖమ్మం జిల్లాలో రైతు సంక్షేమం, విద్య, వైద్యం, సాగునీరు, మౌలిక వసతులు, మహిళా సాధికారత, గృహ నిర్మాణం, విద్యుత్, పర్యాటక రంగాల్లో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు.

రైతు భరోసా కింద 3,41,913 మంది రైతులకు రూ.427.97 కోట్లు, రుణమాఫీ కింద 1,31,760 మంది రైతులకు రూ.912.10 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా 1,38,790 ఎకరాల కొత్త ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టామని వెల్లడించారు.

27 లక్షల మంది విద్యార్థులకు నాణ్యమైన, పౌష్టికాహారం అందించేందుకు మెకనైజ్డ్ కిచెన్లు, ఉచిత అల్పాహార పథకాన్ని ప్రారంభించామని తెలిపారు. ఖమ్మం, పాలేరు, మధిర, వైరా, సత్తుపల్లి నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణం చేపడుతున్నామని పేర్కొన్నారు.

ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రూ.23.75 కోట్లతో 50 పడకల క్రిటికల్ కేర్ భవనాన్ని పూర్తి చేసి, ఆధునిక వైద్య సదుపాయాలను అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు.

ఖమ్మం నగరంలో మున్నేరు వరదల నియంత్రణకు రూ.525.36 కోట్లతో రక్షణ గోడ నిర్మిస్తున్నామని, రూ.1,583 కోట్లతో కోదాడ--ఖమ్మం జాతీయ రహదారి అభివృద్ధి పనులు పూర్తయ్యాయని వెల్లడించారు.

మహాలక్ష్మి పథకం ద్వారా జిల్లాలో మహిళలకు 6.14 కోట్లకు పైగా ఉచిత బస్సు ప్రయాణాలు కల్పించామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం, గృహజ్యోతి, సోలార్ విద్యుత్, పర్యాటక అభివృద్ధి వంటి కార్యక్రమాల ద్వారా ప్రజల సంక్షేమం, జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని డిప్యూటీ సీఎం శ్రీ భట్టి విక్రమార్క మల్లు స్పష్టం చేశారు.

# 1000 కోట్లు ఇచ్చిన జగ్గారెడ్డి లాంటి నాయకుడు మనకు దొరకడు...

## సంగారెడ్డి సభలో సీఎం రేవంత్ రెడ్డి

## జగ్గారెడ్డి పై సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు



సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 15(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా: సంగారెడ్డి/సంగారెడ్డిలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో జగ్గారెడ్డి పై సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు చేశారు ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాహుల్ గాంధీ రాముడు ఐతే.. ఆయన భక్తుడు హనుమంతుడు జగ్గారెడ్డి రాముడు ఏం ఆదేశిస్తే ... హనుమంతుడు అది పాటించాలి,జగ్గారెడ్డి ఎక్కడ పోటీ చేయాలో రాహుల్ గాంధీ చెప్తారు,రాహుల్ గాంధీ మాట ను తూచా తప్పకుండా పాటించే నాయకుడు జగ్గారెడ్డి ,జగ్గారెడ్డి లాంటి ప్రజా నాయకుడు అవసరం నా కంటే ఎక్కువ ప్రజలను అందుబాటులో ఉండేది జగ్గారెడ్డి నే ఆయనకే మొదటి మార్కులు జగ్గారెడ్డి నీ ఒడగొట్టుకున్న దురదృష్టవంతులు మీరే జగ్గారెడ్డి లాంటి నాయకుడి ఉన్నందుకు అదృష్టవంతులు కూడా మీరే వెయ్యి కోట్లు ఇచ్చినా ఇలాంటి నాయకుడు దొరకడు అక్కకు ఇచ్చేది అక్కకు ఇస్తా.. జగ్గన్న కి ఇచ్చేది జగ్గన్నకి ఇస్తా కర్ణాటక లో బోసు రాజు ను మంత్రి ని చేసి ఆ తర్వాత ఎంఎల్సీ ఇచ్చారు,జగ్గారెడ్డి విషయం లో ఏం జరుగుతుందో నాకు కూడా తెలియదు. అది రాహుల్ గాంధీ డిసైడ్ చేస్తాడు నేను పోటీ చేయను.. అని ఇంకోసారి అనొద్దు జగ్గన్న,జగ్గారెడ్డి ఎక్కడ నుండి పోటీ చేయాలి అనేది అది రాహుల్ గాంధీ చూసుకుంటారు అని అన్నారు.





హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా లోక్ భవన్ లో రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా ఆధ్వర్యం లో ఎట్ హోమ్ కార్యక్రమం . హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర మంత్రులు,ప్రజా ప్రతినిధులు

ప్రజాబలం

16 ఆగస్ట్ 2026 ఆదివారం

# చైనా, పాకిస్తాన్, అమెరికా కు ఇచ్చి పడేసిన మోడీ

ఢిల్లీలోని ఎర్రకోట.. 150 సంవత్సరాల వందేమాతర గీతం.. వేలాదిమంది యువకులు.. విశిష్ట అతిథులు.. సర్వసత్తాక సైన్యం.. ఇందరి మధ్యలో నరేంద్ర మోడీ.. దగదగ మెరిసిపోతున్న ఎర్రకోట మీద.. మువ్వన్నెల జెండాను ఎగరవేశారు. జాతీయ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు చెప్పారు. జాతీయ జెండాను ఎగరవేసిన అనంతరం.. అంతకంటే ముందు వందేమాతరం గీతాన్ని ఆలపించడం.. ఈ క్రతువులు ముగిసిన తర్వాత నరేంద్ర మోడీ తన అసలు సిసలైన ప్రసంగాన్ని మొదలుపెట్టారు. జాతీయ జెండాను ఎగరవేసిన అనంతరం.. అంతకంటే ముందు వందేమాతరం గీతాన్ని ఆలపించడం.. ఈ క్రతువులు ముగిసిన తర్వాత నరేంద్ర మోడీ తన అసలు సిసలైన ప్రసంగాన్ని మొదలుపెట్టారు. ఒక ముక్కలో చెప్పాలంటే ఇటీవల కాలంలో నరేంద్ర మోడీ ఇంత ఉద్వేగంగా ఎన్నడు మాట్లాడలేదు. దాదాపు ఆయన ప్రసంగం గంట పాటు సాగింది.. స్వాతంత్ర్య సమరయోధులను కొనియాడుతూ.. దేశం సాగించిన అభివృద్ధిని చెబుతూ.. సాధించాల్సిన లక్ష్యాల గురించి వివరిస్తూ.. ఎదురవుతున్న ఇబ్బందుల గురించి ఏ కరువు పెడుతూ.. దూసుకు వస్తున్న వ్యతిరేక శక్తుల గురించి హెచ్చరికలు చేస్తూ.. సాగిపోయింది నరేంద్ర మోడీ ప్రసంగం. అప్పట్లో అయోధ్య రామాలయం ప్రారంభోత్సవం రోజున నరేంద్ర మోడీ ఏ విధంగానైతే మాట్లాడారో.. స్వాతంత్ర వేడుకల సందర్భంగా అదే స్థాయిలో తన ప్రసంగాన్ని చేశారు ప్రధాని. భారతదేశానికి పక్కలో బల్లెం లాగా చైనా.. అమెరికా తయారయ్యాయి. భారత్ తన తయారీ రంగాన్ని విస్తృతం చేస్తున్న నేపథ్యంలో ఆ రెండు దేశాలు ఇబ్బంది పెడుతున్నాయి. దేశంలో అంతర్గత కలహాలను సృష్టించడానికి కుట్రలు చేస్తున్నాయి. ఇటీవల కాలంలో జరిగిన నీట్ ఉద్యమం దీనికి ఒక బలమైన ఉదాహరణ. దీని లోతుల్లోకి వెళ్లిన కేంద్ర దర్యాప్తు బృందాలు.. ప్రభుత్వానికి స్పష్టమైన సూచనలు చేశాయి. అప్పటినుంచి నరేంద్ర మోడీ తన సోషల్ మీడియా ఖాతాలో వీడియోలు చేయడం మొదలుపెట్టారు. జనరేషన్ జెడ్ ను ఆకట్టుకోవడం ప్రారంభించారు. అక్కడితోనే ఆగిపోలేదు.. స్వాతంత్ర్య వేడుకలలో జనరేషన్ జెడ్ కి సింహభాగం కేటాయించారు నరేంద్ర మోడీఎర్రకోట మీద నుంచి ఏకకాలంలో నరేంద్ర మోడీ చైనాకు.. పాకిస్తాన్ కు.. అమెరికాకు గట్టిగా హెచ్చరికలు పంపించారు.. 20047 నాటికి వికసిత్ భారత సాధ్యమవుతుందని ప్రకటించారు. భవిష్యత్తు కాలంలో పూర్తిస్థాయిలో సెమీ కండక్టర్ల ప్లాంట్లను ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారతదేశాన్ని ఎదిగే విధంగా చేస్తామని అన్నారు. ప్రస్తుతం ప్రపంచంలోనే అతిపెద్ద వినియోగదారుల మార్కెట్గా భారత్ ఉందని.. అది మన దేశానికి అత్యంత గర్వకారణం అని నరేంద్ర మోడీ ప్రకటించారు. అందువల్లే ప్రపంచం మొత్తం ఇండియా వైపు చూస్తోందని అన్నారు. తయారీ రంగాన్ని బలోపేతం చేసిన నేపథ్యంలో భారతదేశం ఇకపై ఏ దేశాల మీద ఆధారపడకూడదని.. ఆధారపడే అవకాశం లేదని నరేంద్ర మోడీ స్పష్టం చేశారు.ఎందరో వీరుల త్యాగాల ఫలితమే స్వాతంత్ర్యమని.. ప్రతి హృదయం జాతీయ గేయం ఆలపించడంతో మారుమోగుతోందని.. ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురుతోందని.. దేశం సరికొత్త సంకల్పంతో ముందుకు వెళుతుందని.. మన సంకల్పం.. మన కలలు సాకారం అవుతున్నాయని పేర్కొన్నారు. వికసిత్ భారత లక్ష్యాన్ని చేరుకోవడానికి కార్యాచరణ సిద్ధం చేశామని.. భారతదేశం దాన్ని కచ్చితంగా అందుకుంటుందని నరేంద్ర మోడీ ఆశాభావం వ్యక్తం చేశారు. కొన్ని శక్తులు భారతదేశన్ని ఇబ్బంది పెట్టడానికి ప్రయత్నిస్తున్నాయని.. అయినప్పటికీ వాటిని సమర్థవంతంగా ఎదుర్కొని ముందుకు సాగుతామని నరేంద్ర మోడీ ప్రకటించారు.దేశ ఆర్థిక ప్రగతిని వివరిస్తూ.. "ఒకప్పుడు మనల్ని 'ఫ్రాజైల్ ఫైవ్' (అతి బలహీనమైన ఐదు ఆర్థిక వ్యవస్థలు) దేశాల్లో ఒకటిగా లెక్కించేవారు. కానీ, కేవలం 12 ఏళ్లలోనే ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించింది. గడిచిన 12 ఏళ్లుగా ప్రతి ఒక్కరూ దేశాన్ని అభివృద్ధి పథంలో నిలపడానికి కృషి చేస్తున్నారు. స్వాతంత్ర్యానంతరం భారత్ పెద్ద కలలే కన్నది, కానీ ఆశించిన వేగంతో ప్రగతి సాధించలేకపోయాం. ఈ రోజు భారత్ అపూర్వమైన వేగం, ఆత్మవిశ్వాసంతో ముందుకు దూసుకెళతోంది. ఇప్పుడు 140 కోట్ల భారతీయుల సంకల్పాన్ని ఏ శక్తీ ఆపలేదు" అని మోదీ ఉద్ఘాటించారు.భవిష్యత్ లక్ష్యాలపై మాట్లాడుతూ.. "మన కలలు, సంకల్పాలు పెద్దవిగా ఉండాలి. అప్పుడే మన సామర్థ్యాలు ఉన్నత శిఖరాలకు చేరుతాయి. భారత్ సరికొత్త శిఖరాలను అధిరోహించడానికి పెద్ద కలలు కంటోంది. 2047 నాటికి దేశం అభివృద్ధి చెందేలా నేను చూస్తాను. అత్యధిక జనాభా కలిగిన దేశం అభివృద్ధి చెందిన దేశంగా మారినప్పుడు, ప్రపంచం మనల్ని కచ్చితంగా భిన్నంగా చూస్తుంది" అని ప్రధాని పేర్కొన్నారు.ఇటీవల దేశంలోని కొన్ని ప్రాంతాల్లో సంభవించిన వరదలు, కొండచరియలు విరిగిపడటం వల్ల నష్టపోయిన కుటుంబాల బాధను తాను అర్థం చేసుకోగలనని, వారికి యావత్ దేశం అండగా నిలుస్తుందని ప్రధాని మోదీ భరోసా ఇచ్చారు. మరో వైపు భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఒక చారిత్రక, అపూర్వ ఘట్టం ఆవిష్కృతమైంది. దేశ చరిత్రలో తొలిసారిగా ఎర్రకోటపై జరిగిన అధికారిక వేడుకల్లో జాతీయ గేయం 'వందేమాతరం' పూర్తి గీతాన్ని ఆలపించారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో జరిగిన ఈ వేడుకల్లో, ఆర్మీ బ్యాండ్ వందేమాతరం గీతాన్ని వాయించగా, ఆ తర్వాత యథావిధిగా జాతీయ గీతం 'జన గణ మన'ను ఆలపించారు. ఈ ఏడాది జాతీయ గేయానికి 150 ఏళ్లు పూర్తి కావడం ఈ సందర్భానికి మరింత ప్రాధాన్యాన్ని చేకూర్చింది.

# స్మార్ట్ రేషన్ కార్డు కేవలం కాగితం కాదు..





మొదటి పేజీ తరువాయి

ౖతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసి దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.21 వేల కోట్లు ఖర్చు చేశామని ముఖ్యమంత్రి తెలిపారు, గత 32 నెలల్లో రైతులు పండించిన ధాన్యానికి సంబంధించి రూ.90 వేల కోట్లను రైతుల ఖాతాలకు బదిలీ చేశామని చెప్పారు. రెండున్నరేళ్లలో రైతుల కోసం మొత్తం రూ.1.70 లక్షల కోట్లు ఖర్చు చేశామని పేర్కొన్నారు,ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇళు ,,డబుల్ బెడ్రూమ్ ఇళ్ల పేరుతో గత ప్రభుత్వం ఇచ్చిన హామీలకు భిన్నంగా తమ ప్రభుత్వం రెండేళ్లలో సుమారు 7 లక్షల ఇళ్లను మంజూరు చేసిందని ముఖ్యమంత్రి తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరుగుతోందని, ఇందిరమ్మ ఇల్లు లేని గ్రామం తెలంగాణలో ఉండకూడదన్నదే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు,ఒంటరి మహిళలు, చేనేత, గీత కార్మికులకు పెన్షన్లు అందించే బాధ్యత ప్రభుత్వానిదేనని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని, అర్హత ఉన్న వారికి పెన్షన్లు అందిస్తామని చెప్పారు,రెండున్నరేళ్లలో 72 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని, మరో 10 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు జారీ చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రతి ఆరు నెలలకు ఉద్యోగ ఖాళీలను గుర్తించి భర్తీ చేసే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. నిరుద్యోగ యువత మాయమాటలకు లోనుకాకుండా పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు,ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమం వైపు నడిపిస్తూ ముందుకు సాగుతున్నామని ముఖ్యమంత్రి అన్నారు. ప్రజల ఆశీర్వాదం తమ ప్రభుత్వానికి కొనసాగాలని కోరారు,సంగారెడ్డిలో జగ్గారెడ్డి పోటీ చేయాలా వద్దా అన్నది ఆయన ఒక్కరి నిర్ణయం కాదని, కాంగ్రెస్ అగ్ర నాయకత్వం నిర్ణయిస్తుందని ముఖ్యమంత్రి అన్నారు,రాహుల్ గాంధీతో జగ్గారెడ్డికి ఉన్న అనుబంధాన్ని రాముడు-- హనుమంతుడి సంబంధంతో పోల్చారు. ఎన్నికల్లో ఓడిపోయినప్పటికీ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల కోసం పనిచేస్తున్న జగ్గారెడ్డి వంటి నాయకుడు ప్రజా జీవితంలో ఉండాల్సిన అవసరం ఉందని, ఆయనకు ప్రజలు అండగా నిలవాలని కోరారు,రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ 1980లో మెదక్ జిల్లా ప్రజలు ఇందిరాగాంధీకి బ్రహ్మరథం పట్టారని గుర్తు చేశారు. ఇందిరాగాంధీ హయాంలోనే ఈ ప్రాంతాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు పునాది పడిందన్నారు. పేదలకు ఇళ్ల స్థలాలు కల్పించడంలో ఇందిరాగాంధీ కీలక పాత్ర పోషించారని కొనియాడారు ,మహిళా సాధికారతలో భాగంగా కోటి మంది మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. విద్య, వైద్య రంగాల్లో అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టామని అన్నారు. ఆరోగ్యశ్రీ పరిమితిని ఐదు లక్షల నుంచి పది లక్షలకు పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని చెప్పారు,సంగారెడ్డి జిల్లాలోని సింగూరు ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రిని మంత్రి కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ ముందుకు సాగిందని, ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. తెలంగాణను అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేయాలన్న దిశగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు,రాష్ట్ర పౌరసం ఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఆగస్టు 15 తెలంగాణ చరిత్రలో ఒక ప్రత్యేకమైన రోజుగా నిలిచిపోతుందని అన్నారు. గత ప్రభుత్వం పదేళ్లపాటు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయలేదని, ప్రస్తుత ప్రభుత్వం అర్హులైన నిరుపేదలకు రేషన్ కార్డులు అందించేందుకు విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుందని తెలిపారు.రాష్ట్రంలో సుమారు 3.42 కోట్ల మంది లబ్ధిదారులకు 1.06 కోట్ల రేషన్ కార్డులు అందిస్తున్నామని చెప్పారు. రేషన్ కార్డులోని ప్రతి కుటుంబ సభ్యునికి నెలకు 6 కిలోల చొప్పున ఉచితంగా నాణ్యమైన సన్నబియ్యం అందిస్తున్నామని తెలిపారు. రేషన్ కార్డు మంజూరు ప్రక్రియ నిరంతర ప్రక్రియ అని, అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు,జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా సన్నధాన్యం పండించే రైతులను ప్రోత్సహించేందుకు బోనస్ అందిస్తున్నామని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సన్నధాన్యానికి బోనస్ చెల్లిస్తూ రైతులను ఆదుకుంటున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన టెక్నాలజీ సెంటర్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టామని తెలిపారు. టామ్‌టామ్ వంటి సంస్థల ద్వారా నిరుద్యోగ యువతకు విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు,ఈ కార్యక్రమంలో ఎంపీ సురేష్ షెట్కార్, శాసనసభ్యులు సంజీవరెడ్డి, నవీన్ యాదవ్, సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్, మాజీ మంత్రి ఏ. చంద్రశేఖర్, మాజీ శాసనసభ్యులు జయప్రకాశ్ రెడ్డి, నిర్మల జగ్గారెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు,జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, పౌరసరఫరాల శాఖ ఉన్నతాధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఒకవైపు సంక్షేమం మరోవైపు అభివృద్ధి సాధించాలన్న సంకల్పంతో ముందుకు వెళుతున్నాం



మొదటి పేజీ తరువాయి

మా ప్రభుత్వంలో సంక్షేమాన్ని ఆర్థిక కోణంలోనో, ఖర్చు పెట్టిన రూపాయలతోనో లెక్క కట్టడం లేదు. మా సంక్షేమ ఆలోచనలో మానవీయత ఉంది. పేదవాడి పట్ల బాధ్యత ఉంది. వారి జీవితాల్లో ఆనందం నింపాలన్న తపన ఉంది. వారికి ఆరోగ్యవంతమైన జీవితాలను అందించే ప్రయత్నం ఉంది. ఆత్మగౌరవంతో కూడిన జీవన విధానాన్ని అందించే సంకల్పం ఉంది. ప్రతి పథకంలో శాస్త్రీయ దృక్పథం ఉంది.

రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది అని మా ప్రభుత్వం గట్టిగా నమ్ముతుంది. రైతుల కష్టాలు తీర్చి వ్యవసాయాన్ని పండగ చేయాలనే ఆలోచనతో ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమానికి ఎక్కువ ప్రాధాన్యత నిచ్చింది. వరి సాగు విస్తీర్ణం, దిగుబడిలో మన తెలంగాణ పంజాబ్‌ను దాటేసింది. దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది.

కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు దక్కాల్సిన న్యాయమైన వాటా సాధించే విషయంలో రాజీపడేది లేదు. అటు తుమ్మిడిహెట్టి నుంచి ఇటు పాలమూరు వరకు పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులను ప్రాధాన్యక్రమంలో పూర్తి చేసి చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతుంది. తెలంగాణలో కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు వెళుతోంది. సంక్షేమ పథకాల్లో సన్నబియ్యం ఓ విప్లవాత్మక పథకం. మనిషిని మనిషిగా గుర్తించి, ఆరోగ్యానికి భరోసా ఇచ్చే పథకం. సన్నబియ్యంతో బువ్వ తినడం మా హక్కు అని నమ్మకం కలిగించిన పథకం. 93 లక్షలకు పైగా కుటుంబాలు, దాదాపు 3.38 కోట్ల మంది ప్రజలను ప్రజా పంపిణీ వ్యవస్థ ఏ రి ది, లో కి తీసుకొచ్చాం. ఎన్నో ఏళ్లుగా కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురు చూసిన కుటుంబాలకు ప్రజా ప్రభుత్వం భరోసా ఇచ్చింది.15 లక్షలకు పైగా కొత్త రేషన్ కార్డులు జారీ చేశాం. రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభిస్తున్నాం. కొత్త సాంకేతికతతో రేషన్ పంపిణీలో పారదర్శకతను, జవాబుదారీతనాన్ని పెంచుతున్నాం. పేదల ఆత్మగౌరవాన్ని నిలబెట్టేలా ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నాం. తొలి దశలో4.50 లక్షల ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టాం. రాష్ట్రంలో వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, చేనేత కార్మికులు 43 లక్షల మందికి సామాజిక భద్రతా పింఛన్లు అందిస్తున్నాం. పన్నెండు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న కనీస వేతనాల సవరణను ప్రజా ప్రభుత్వం ఆమోదించింది. సుమారు కోటి 11 లక్షల మంది కార్మికులకు ప్రయోజనం కల్పించాం. దేశంలోనే ఆదర్శవంతంగా గిగ్ కార్మికుల సంక్షేమ చట్టం అమల్లోకి తెచ్చాం. విద్యారంగంలో ప్రజా ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలు స్పష్టమైన ఫలితాలు ఇస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం ప్రకటించే పర్ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్‌లో తెలంగాణ 28వ స్థానం నుంచి 18వ స్థానానికి చేరుకుంది.తెలంగాణ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడాన్ని ప్రజా ప్రభుత్వం అత్యంత కీలక బాధ్యతగా తీసుకుంది. ఇప్పటి వరకు ప్రభుత్వశాఖల్లో 72 వేలకుపైగా ఉద్యోగ నియామకాలను పూర్తి చేశాం. గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3, గ్రూప్-4, మెగా డీఎస్సీ నియామకాలు విజయవంతంగా నిర్వహించాం.

నోటిఫికేషన్ ఇచ్చి ఆగిపోకుండా పరీక్షలు, ఫలితాలు, ఎంపిక ప్రక్రియ పూర్తి చేసి అభ్యర్థులకు నియామక పత్రాలు అందించాం. టీజీపీఎస్‌సి ద్వారా 456 వివిధ పోస్టులు, పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా 7437 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లు ఇచ్చాం. ప్రభుత్వ వైద్యరంగాన్ని బలోపేతం చేసే దిశగా ప్రజా ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంది. గోషామహల్‌లో రెండువేల పడకల నూతన ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణాన్ని చేపట్టాం. వరంగల్ లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రితో పాటు సనత్‌నగర్, అల్వాల్, ఎల్బీనగర్‌లో మూడు టిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను సిద్ధం చేస్తున్నాం. 9 కొత్త ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రారంభించాం. 8 మెడికల్ కాలేజీలకు కొత్త భవనాలను నిర్మిస్తున్నాం. కొత్తగా 16 నర్సింగ్ కాలేజీలను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు 28 పారా మెడికల్ కాలేజీలు ప్రారంభించాం. డ్రగ్స్, ఆహార కల్తీపై ఉక్కుపాదం మోపుతున్నాం. డ్రగ్స్ ముప్పు, ఆహార కల్తీని ఎదుర్కొనేందుకు కొత్తగా టీజీ సేఫ్ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నాం. టీజీ సేఫ్ ఆహార కల్తీ నియంత్రణ, డ్రగ్స్ నియంత్రణను ఒకే గొడుగు కిందకు తీసుకొస్తున్నాం. ప్రత్యేక లీగల్, ల్యాబొరేటరీ, ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాల సమన్వయంతో విస్తృత తనిఖీలు చేసి కల్తీ నియంత్రణకు కఠిన చర్యలు తీసుకుంటాం.

ప్రజా ప్రభుత్వ విజయాల్లో ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు కీలక భాగస్వాములు. ప్రభుత్వ ఆదాయాన్ని పెంచడం నుంచి సంక్షేమ పథకాలను చివరి లబ్ధిదారుడికి చేర్చడం వరకు... పెట్టుబడులను ఆకర్షించడం నుంచి అన్ని రంగాల్లో ప్రభుత్వ సేవలను విస్తరించడం వరకు ఉద్యోగులు, అధికారులు సహకారం కీలకం.

ప్రజల సమస్యలకు మండల స్థాయిలోనే పరిష్కరించడానికి ఈ నెల 17వ తేదీ నుంచి రాష్ట్రంలోని అన్ని ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నాం. ప్రతి సోమవారం ఈ కార్యక్రమం నిర్వహిస్తాం. దీనికి సంబంధించి త్వరలోనే ప్రజావాణి ఆన్ లైన్ పోర్టల్ ను ప్రారంభించి ఎక్కడినుంచైనా అర్జీలు నమోదు చేసుకునే అవకాశం కల్పిస్తాం.

తెలంగాణ పోటీ ఇతర రాష్ట్రాలతో కాదు. తెలంగాణ ప్రపంచంతో పోటీ పడుతోంది. అందుకే ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలను నిర్మించేందుకు కార్యాచరణ మొదలు పెట్టాం. ప్రజా పాలనలో జాతీయ, అంతర్జాతీయ పారిశ్రామికవేత్తలకు తెలంగాణపై నమ్మకం పెరిగింది.

బిజినెస్ రిఫార్మ్స్ యాక్షన్ ప్లాన్‌లో బిజినెస్ ఎంట్రీ, కన్‌స్ట్రక్షన్ పర్మిట్ ఎనేబ్లర్స్, సర్వీస్ సెక్టార్, ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ విభాగాల్లో తెలంగాణ టాప్ అచీవర్‌గా నిలవడమే ఇందుకు నిదర్శనం. ఈ ఏడాది కూడా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ నిర్వహించి తెలంగాణలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను ప్రపంచానికి చాటిచెబుతాం.

ఐటీ రంగంలో తెలంగాణ దూసుకెళుతోంది. 2025-26లో తెలంగాణ ఐటీ ఎగుమతులు రూ.3.97 లక్షల కోట్లకు చేరాయి. ప్రత్యక్ష ఐటీ ఉద్యోగాలు 12.14 లక్షలకు పెరిగాయి. హైదరాబాద్‌లో ఇప్పుడు 355కి పైగా గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్లు పని చేస్తున్నాయి. 2026లో కొత్తగా 40 గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్లు హైదరాబాద్‌కు వచ్చాయి.

డేటా సెంటర్లు, క్లౌడ్ కంప్యూటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాల్లో తెలంగాణ దేశంలో అత్యంత వేగంగా ఎదుగుతున్న గమ్యస్థానాల్లో ఒకటిగా మారింది. అమెజాన్ కంపెనీ తెలంగాణలో అదనంగా 7 బిలియన్ డాలర్ల పెట్టుబడి ప్రకటించింది. భారత్ ఫ్యూచర్ సిటీ, చందన్‌వెల్లి ప్రాంతాల్లో దేశంలోని అతిపెద్ద హైపర్‌స్కేల్, ఏఐ-రెడీ క్లౌడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్యాంపస్‌లలో ఒకటి రూపుదిద్దుకుంటోంది.

భారత్ ఫ్యూచర్ సిటీ, మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు హైదరాబాద్ ముఖచిత్రాన్ని మార్చబోతున్నాయి. ఫ్యూచర్ సిటీ కోసం భూములిచ్చిన రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటాం. మూసీ పరీవాహకన ప్రాంత ప్రజలు పెద్దమనసులో అర్థం చేసుకోవాలి. ఈ విషయంలో ఎవరికీ ఎలాంటి నష్టం, కష్టం రానివ్వం.ఒకవైపు సంక్షేమం మరోవైపు అభివృద్ధి సాధించాలన్న సంకల్పంతో ముందుకు వెళుతున్నాం. దైవం ఆశీస్సులతో పాటు మీ అందరి ఆశీస్సులు తోడైతే మరిన్ని విజయాలు సాధిస్తాం.." అని ముఖ్యమంత్రి సవివరమైన సందేశమిచ్చారు.

# సత్తుపల్లిలో ఘనంగా సండ్ర వెంకట వీరయ్య జన్మదిన వేడుకలు

### బీఆర్ఎస్ కుటుంబంలో పండుగ వాతావరణం.. జననేత సండ్రకు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు

**సత్తుపల్లి, ప్రజాబలం ప్రతినిధి ఆగస్టు 15:** మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సండ్ర వెంకట వీరయ్య జన్మదిన వేడుకలను సత్తుపల్లిలో బీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ అభిమాన నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



ముందుగా సండ్ర వెంకట వీరయ్య క్యాంప్ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. అనంతరం మహిళా నాయకులు కేక్ కట్ చేసి సండ్రకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



అనంతరం క్యాంప్ కార్యాలయం నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ ర్యాలీగా సత్తుపల్లి బస్టాండ్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకున్నారు. అక్కడ కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.

సేవా కార్యక్రమాలతో సండ్ర జన్మదిన వేడుకలు సత్తుపల్లి 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. కొత్తూరు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎన్టీఆర్ కాలనీతో పాటు 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలోనూ అన్నదానం చేపట్టి ప్రజలకు అన్నప్రసాదం అందించారు.కార్యక్రమంలో కూసంపూడి మహేష్, కొత్తూరు ఉమామహేశ్వరరావు, శీలపురెడ్డి హరికృష్ణారెడ్డి, దొడ్డ శంకరరావు, మోరంపూడి ప్రభాకర్, వీరపనేని బాబీ, షేక్ రఫీ, మల్లూరి అంకంరాజు, మున్సిపాలిటీ వార్డు కౌన్సిలర్లు, పట్టణ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, సండ్ర అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తల్లాడ లో ఘనంగా చెరుకూరి కిరణ్ జన్మదిన వేడుకలు



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆగస్టు 15 ప్రజాబలం:**ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకుడు వైరా కు చెందిన చెరుకూరి కిరణ్ జన్మదిన వేడుకలు తల్లాడ లో రాయల రాము ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వాలీబాల్ కోర్టు నందు కేక్ కట్ చేసి కిరణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా రాము మాట్లాడుతూ చెరుకూరి కిరణ్ రాజకీయాల్లో అందరితో కలిసి మెలిసి ఉంటూ సోదర భావంతో మెలుగుతూ ఓ ప్రత్యేకమైన గుర్తింపు పొందారని ,మంత్రి సీతక్కకు అత్యంత సన్నిహితంగా ఉంటూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కూడా నిరంతరం కృషి చేస్తున్నారని ,అలాంటి వ్యక్తి నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండి ప్రజలకు మరెన్నో సేవలు అందించే విధంగా భగవంతుడు మంచి ఆరోగ్యాన్ని కల్పించాలని అని అన్నారు .ఈ కార్యక్రమంలో తుమ్మలపల్లి రమేష్ తో పాటు పెద్ద ఎత్తున యువత పాల్గొన్నారు





**నాంపల్లి ప్రజాబలం ప్రతినిధి:** గోషామహల్ నియోజకవర్గంలోని జాంబాగ్ డివిజన్ భగ్‌వాన్‌దాస్ బాడలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఎస్.ధన్‌రాజ్ విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించినారు.

# హెచ్ఏఎల్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ భూములను కాపాడాలి

రంగారెడ్డి మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో హెచ్ఏఎల్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ భూములకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేసారు. హైకోర్టు పోలీసు ప్రొటెక్షన్ ఉత్తర్వులు వెంటనే అమలు చేయాలని అధ్యక్షుడు ప్రసాద్ విజ్ఞప్తి చేసారు. 1981లో సర్వే నెం.77లో 62 ఎకరాల భూమి కొనుగోలు చేశామని వెల్లడించారు. 43 ఏళ్లుగా భూమి సొసైటీ స్వాధీనంలోనే ఉందని స్పష్టం చేసారు. అక్రమ కబ్జాదారులు భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. సొసైటీ సభ్యులను బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. సభ్యులంతా 70 నుంచి 90 ఏళ్ల వయస్సు గల రిటైర్డ్ సీనియర్ సిటిజన్లని వెల్లడించారు. కోర్టు రక్షణ ఉత్తర్వులు ఉన్నా క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదని ఆరోపించారు. పోలీసు శాఖ వెంటనే స్పందించి భూములకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేసారు. వయోవృద్ధ సభ్యులకు న్యాయం చేయాలని అధ్యక్షుడు ప్రసాద్ విజ్ఞప్తి చేసారు.

# లండన్ కిడ్స్ తులసి నగర్ స్కూల్లో ఘనంగా స్వాతంత్ర వేడుకలు









లండన్ కిడ్స్ తులసి నగర్ స్కూల్ యాజమాన్యం ఎం. సతీష్ కుమార్, ఆధ్వర్యంలో ఆల్విన్ కాలనీ ఫేస్ 2, తులసి నగర్ 2 లండన్ కిడ్స్ స్కూల్లో ఘనంగా స్వత్రంతడినొచ్చావా సంబరాలు జరిగాయి ఈ కార్యక్రమంలో స్కూల్ కి సంబంధించిన సిబ్బంది మరియు టీచర్లు లక్ష్మిప్రసన్న, ఝాన్సీ రాణి, నందిని,సంతోషిని, సుధారాణి , రాజేశ్వరి , మరియు యాజమాన్యానికి సంబంధించిన మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు,

# తపోవన్ ద స్కూల్ బహదూర్ పల్లి లో ఘనంగా స్వతాంత్ర దినోత్సవ వేడుకలు








తపోవన ద స్కూల్ బహదూర్ పల్లి యాజమాన్యం ఎం. సతీష్ కుమార్, ఆధ్వర్యంలో వాయుపుత్ర కాలనీ బహదూర్ పల్లి లో ఘనంగా స్వాతంత్రదినొచ్చావ సంబరాలు జరిగాయి ఈ కార్యక్రమంలో వాయుపుత్ర కాలనీ అధ్యక్షులు తులసి రామ్ ,ఎలుగారి శ్రీను Saggidi Srinivas Rao మరియు స్కూల్ కి సంబంధించిన సిబ్బంది,టీచర్లు నందిని, సబిత, సౌమ్య ,భవాని, మాధవి, మల్లిక, దీపిక ,మేఘన మరియు కాలనీ వాసులు యాజమాన్యానికి సంబంధించిన మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు,




80 వా భారత స్వతంత్ర దినోత్సవం పండుగ సందర్భంగా ఘనంగా జరుపుకున్నారు చూడి బజార్లో మరియు బేగంబజార్ మహంకాళి టెంపుల్ లో జండా ఆవిష్కరణ గా ముఖ్య అతిథిగా టిడిపి సీనియర్ నేత రామ్ నారాయణ యాదవ్ మరియు సిఐ శ్రవణ్ కుమార్ ముఖ్యఅతిథిగా జెండా ఆవిష్కరణ చేశారు మరియు ప్రజలకి స్వీట్ పంచారు టిడిపి కేడి దినేష్ మరియు ప్రేమ్ ప్రకాష్ శర్మ మరియు పూజారి రామచందర్ ఆధ్వర్యంలో జరిగింది కిషన్ యాదవ్, టీ సురేందర్, వా సింహాద్రి, రాజు, సురేష్, చిన్నా, గౌతమ్, మరియు బస్తి వాసులు తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జెండా వందనం



మహబూబాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 80 వ భారత స్వతంత్ర దినోత్సవ వేడుకలో డిసిసి అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్ పాల్గోని జాతీయ జెండాను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో మహబూబాద్ ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్, మున్సిపల్ చైర్మన్ జ్యోతి రమేష్, మున్సిపల్ కౌన్సిలర్లు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు సురేష్ నాయక్, ఎస్సీ, ఎస్టీ,మైనార్టీ సెల్ అధ్యక్షులు,డిసిసి కమిటీ సభ్యులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

# ముఖ్యమంత్రి పర్యటనకు ములుగు సర్వాంగ సుందరం

**ముస్తాబైన మేడారం.. మెరిసిపోతున్న పైలాన్, నూతన కలెక్టరేట్**
**మేడారంరూ.16,007 కోట్ల రహదారి అభివృద్ధికి ములుగు నుంచి శ్రీకారం**
**రూ.868 కోట్ల అభివృద్ధి పనులకు పైలాన్.. రూ.63.50 కోట్ల నూతన కలెక్టరేట్ ప్రారంభం**
**ముఖ్యమంత్రి పర్యటనకు అన్ని ఏర్పాట్లు పూర్తి**
**మంత్రి దనసరి అనసూయ సీతక్క**





**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఆగస్టు 15** ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటించనున్న మేడారం, ములుగు ప్రాంతాల్లో జరుగుతున్న తుది ఏర్పాట్లను శనివారం మంత్రి సీతక్క,మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ తో కలిసి పరిశీలించారు.ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాల హెలిప్యాడ్, గట్టమ్మ సమీపంలోని పంచాయతీరాజ్ రహదారుల అభివృద్ధి పైలాన్, నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం, అభివృద్ధి పనుల పైలాన్ ప్రాంతాలను, మేడారం వనదేవతల ప్రాంగణం, హెలిప్యాడ్, ముఖ్యమంత్రి ప్రయాణించే మార్గాలు, చేయూత పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ ప్రాంతం, ప్యూరిఫైయర్ వాటర్ ప్లాంట్, పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా ప్రతి శాఖకు అప్పగించిన బాధ్యతలను సమన్వయంతో పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటించే ప్రతి ప్రాంతంలో భద్రత, పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్ సరఫరా, వైద్య సదుపాయాలు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, బారికేడింగ్ తదితర ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని సూచించారు.

**మేడారంలో ప్రత్యేక ఏర్పాట్లు**

ముఖ్యమంత్రి మేడారం చేరుకునే హెలిప్యాడ్‌ను పూర్తిస్థాయిలో సిద్ధం చేయడంతో పాటు హెలిప్యాడ్ నుంచి సమ్మక్క--సారలమ్మ వనదేవతల ప్రాంగణం వరకు రహదారులు, భద్రతా ఏర్పాట్లు పూర్తి చేశారు. వనదేవతల దర్శనం, ప్రత్యేక పూజలు, మొక్కులు సమర్పించే సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులతో సమన్వయం చేసుకొని ముందస్తు ఏర్పాట్లు చేపట్టారు.

వనదేవతల ప్రాంగణంలో బారికేడింగ్, క్యూలైన్లు, వీఐపీ, వీవీఐపీ ఏర్పాట్లు, భద్రతా సిబ్బంది నియామకం, అత్యవసర మార్గాలు, విద్యుత్, తాగునీటి సదుపాయాలను సిద్ధం చేశారు. ప్రాంగణంలో మిగిలిన నిర్మాణ వ్యర్థాలు, గ్రానైట్ రాళ్లను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు ల్యాండ్ స్కేపింగ్, మొక్కలు, పూలతో సుందరీకరణ పనులు చేపట్టి వనదేవతల ప్రాంగణాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు.

ముఖ్యమంత్రి చేతుల మీదుగా చేయూత పింఛన్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందించే కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లను పూర్తిచేశారు. లబ్ధిదారులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా కూర్చునే సదుపాయం, తాగునీరు, వైద్య సహాయం తదితర ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించారు.

భక్తులకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు ఏర్పాటు చేసిన ప్యూరిఫైయర్ వాటర్ ప్లాంట్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించనున్న నేపథ్యంలో అక్కడ అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

**రూ.16,007 కోట్ల రహదారి అభివృద్ధికి ములుగు వేదిక**

రాష్ట్ర గ్రామీణ రహదారుల అభివృద్ధిలో కొత్త అధ్యాయానికి ములుగు జిల్లా వేదిక కానుంది. గ్రామాలు, మండల కేంద్రాలు, ప్రధాన రహదారుల మధ్య మెరుగైన అనుసంధానం కల్పించేందుకు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టనున్న పంచాయతీరాజ్ రహదారుల అభివృద్ధి కార్యక్రమానికి ముఖ్యమంత్రి ములుగు నుంచి శ్రీకారం చుట్టనున్నారు.

రూ.16,007 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఈ భారీ కార్యక్రమానికి గుర్తుగా ములుగు గట్టమ్మ ఆలయ సమీపంలో ఏర్పాటు చేసిన భారీ పైలాన్‌ను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. పైలాన్ పరిసరాల్లో పారిశుధ్యం, విద్యుత్, అలంకరణ, భద్రత, వీఐపీ రాకపోకలు, పార్కింగ్‌కు సంబంధించిన ఏర్పాట్లన్నీ పూర్తి చేసినట్లు మంత్రి తెలిపారు.

రాష్ట్రవ్యాప్తంగా తొలి దశలో 2,145 రహదారులను 7,448 కిలోమీటర్ల మేర అభివృద్ధి చేసే కార్యక్రమానికి ఈ పైలాన్ ప్రతీకగా నిలవనుందని పేర్కొన్నారు. ములుగు నుంచి ప్రారంభమయ్యే ఈ కార్యక్రమం రాష్ట్ర గ్రామీణ రవాణా వ్యవస్థకు మరింత బలం చేకూరుస్తుందని తెలిపారు.

**రూ.63.50 కోట్లతో నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం**

ములుగు జిల్లా ప్రజలకు మెరుగైన పరిపాలనా సేవలను ఒకేచోట అందించే లక్ష్యంతో రూ.63 కోట్ల 50 లక్షల నిధులతో నిర్మించిన నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారని మంత్రి తెలిపారు.

నూతన కలెక్టరేట్ భవన సముదాయంలో కలెక్టర్ ఛాంబర్, సమావేశ మందిరం, స్టేట్ ఛాంబర్, వివిధ శాఖల కార్యాలయాలు, విద్యుత్, జనరేటర్ సదుపాయం, తాగునీరు, పార్కింగ్ తదితర ఏర్పాట్లను పరిశీలించారు. కార్యాలయ ఆవరణలో పారిశుధ్యం, సుందరీకరణ, ల్యాండ్ స్కేపింగ్, విద్యుత్ దీపాల అలంకరణతో పాటు ప్రారంభోత్సవానికి సంబంధించిన ఏర్పాట్లన్నీ పూర్తి చేయడంతో నూతన కలెక్టరేట్ కార్యాలయం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది.

నూతన కలెక్టరేట్ ప్రాంతంలో ముఖ్యమంత్రి రాకపోకలకు ప్రత్యేక మార్గాలు, వీఐపీ వాహనాల పార్కింగ్, ప్రజలు, అధికారులు కూర్చునేందుకు అవసరమైన ఏర్పాట్లు, బారికేడింగ్, పోలీస్ బందోబస్తు, అగ్నిమాపక, వైద్య బృందాలు, అంబులెన్స్ తదితర అత్యవసర సేవలను అందుబాటులో ఉంచేలా చర్యలు చేపట్టారు.

అదేవిధంగా జిల్లాలో చేపట్టిన రూ.868 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి పనులను సూచించే నూతన కలెక్టరేట్ పైలాన్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించనున్న నేపథ్యంలో పైలాన్ ప్రాంతాన్ని ప్రత్యేకంగా తీర్చిదిద్దారు. పైలాన్ ప్రారంభోత్సవానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు మంత్రి పేర్కొన్నారు.

**డిగ్రీ కళాశాల హెలిప్యాడ్ సిద్ధం**

మేడారం పర్యటన అనంతరం ముఖ్యమంత్రి హెలికాప్టర్‌లో ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాల హెలిప్యాడ్‌కు చేరుకోనున్న నేపథ్యంలో హెలిప్యాడ్ వద్ద భద్రతా ఏర్పాట్లు, అగ్నిమాపక వాహనాలు, అంబులెన్స్, వైద్య బృందాలు, వీఐపీ వాహనాలు, పార్కింగ్ తదితర ఏర్పాట్లు పూర్తి చేశారు. హెలిప్యాడ్ నుంచి గట్టమ్మ పైలాన్, నూతన కలెక్టరేట్ వరకు ముఖ్యమంత్రి ప్రయాణించే మార్గంలో ట్రాఫిక్ నియంత్రణతో పాటు పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

మంత్రి సీతక్క మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనలో పాల్గొనే ప్రతి అధికారి తమకు అప్పగించిన బాధ్యతపై పూర్తి అవగాహనతో ఉండాలని, చివరి నిమిషంలో ఏ సమస్య తలెత్తినా సమయస్ఫూర్తితో పరిష్కరించాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటన పూర్తయ్యే వరకు సంబంధిత అధికారులు తమకు కేటాయించిన ప్రాంతాల్లో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఎక్కడా విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా ప్రత్యామ్నాయ విద్యుత్ వ్యవస్థలు సిద్ధంగా ఉంచాలని, తాగునీరు, పారిశుధ్యం, వైద్య సేవలకు ప్రత్యేక బృందాలను నియమించాలని సూచించారు.

**ముఖ్యమంత్రి పర్యటన షెడ్యూల్**

నిర్ణీత పర్యటన షెడ్యూల్ ప్రకారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదివారం మధ్యాహ్నం 1.30 గంటలకు మేడారం చేరుకుంటారు. అక్కడి నుంచి సమ్మక్క--సారలమ్మ వనదేవతల ఆలయానికి చేరుకొని మధ్యాహ్నం 1.40 గంటల నుంచి 1.50 గంటల వరకు వనదేవతలను దర్శించుకుంటారు.

అనంతరం వనదేవతల ప్రాంగణం వేదికగా చేయూత పింఛన్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేసి, భక్తుల కోసం ఏర్పాటు చేసిన ప్యూరిఫైయర్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తారు.

మేడారం కార్యక్రమాల అనంతరం హెలికాప్టర్‌లో బయలుదేరి మధ్యాహ్నం 2.20 గంటలకు ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాల హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. అక్కడి నుంచి గట్టమ్మ ఆలయ సమీపంలో రూ.16,007 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న పంచాయతీరాజ్ రహదారుల అభివృద్ధి కార్యక్రమానికి గుర్తుగా ఏర్పాటు చేసిన పైలాన్ వద్దకు చేరుకొని మధ్యాహ్నం 2.30 గంటలకు పైలాన్‌ను ఆవిష్కరిస్తారు.

అనంతరం మధ్యాహ్నం 2.40 గంటలకు రూ.868 కోట్ల అభివృద్ధి పనులను సూచించే పైలాన్‌ను ప్రారంభించి, రూ.63 కోట్ల 50 లక్షల నిధులతో నిర్మించిన నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయాన్ని ప్రారంభిస్తారు. కార్యక్రమాల అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాల హెలిప్యాడ్ నుంచి హనుమకొండ జిల్లా పరకాల పర్యటనకు బయలుదేరుతారు.

ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి మేడారం నుంచి ములుగు వరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, అధికారులు, పోలీస్ శాఖ, వివిధ విభాగాల సిబ్బంది సమన్వయంతో పర్యటనను విజయవంతం చేసేందుకు సిద్ధంగా ఉన్నారని మంత్రి సీతక్క తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు,జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, ఐటిడిఏ పిఓ లెనిన్ వత్సల్ టోప్పో, భూపాలపల్లి ఎస్పీ సంకీర్త్, ఏటూరు నాగారం ఎఎస్పీ మనన్ భట్,అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్ రావు, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, ఆర్డీవో కృష్ణవేణి,స్థానిక ప్రజా ప్రతినిధులు,జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఇంట సన్న బియ్యం.. చేతిలో స్మార్ట్ రేషన్ కార్డు.

**ఆహార భద్రతకు ప్రజా ప్రభుత్వ పెద్దపీట.**
**ఆకలి లేని తెలంగాణే ప్రభుత్వ లక్ష్యం.**
**అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డు**
**:: రాష్ట్ర పంచాయతీరాజ్, మంత్రి సీతక్క**



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఆగస్టు 15 ములుగు** గణతంత్ర దినోత్సవ సందర్భంగాశనివారం ములుగు జిల్లా కేంద్రంలోని తంగేడు మైదానంలో నిర్వహించిన పీవీసీ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరై జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు తో కలిసి లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, పేద కుటుంబాలు కూడా నాణ్యమైన సన్న బియ్యంతో రెండు పూటలా కడుపునిండా భోజనం చేయాలనే సంకల్పంతో ప్రజా ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. పేద, ధనిక అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ నాణ్యమైన బియ్యం తినాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని పేర్కొన్నారు. సన్న బియ్యం ప్రయోజనం ప్రతి అర్హత కలిగిన కుటుంబానికి అందాలంటే రేషన్ కార్డు కీలకమని, అందుకే అర్హులైన పేద కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులను ప్రభుత్వం మంజూరు చేస్తోందన్నారు.

గతంలో రేషన్ కార్డుల కోసం ఎంతోమంది పేదలు ఎదురుచూశారని, ప్రజా ప్రభుత్వం అర్హులైన కుటుంబాలను గుర్తించి వారికి రేషన్ కార్డులు అందించే ప్రక్రియను వేగవంతం చేసిందన్నారు. రేషన్ కార్డు కేవలం బియ్యం పొందేందుకు మాత్రమే కాకుండా ఆరోగ్యశ్రీ తో పాటు పలు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందేందుకు ఉపయోగపడుతుందని మంత్రి తెలిపారు.

అర్హత ఉన్నప్పటికీ రేషన్ కార్డు లేని పేద కుటుంబాలను గుర్తించి వారికి ముందుగా కార్డులు అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని మంత్రి ఆదేశించారు. ఆర్థికంగా స్థిరంగా ఉన్నవారి కంటే నిజమైన పేదలు, నిరుపేద కుటుంబాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కొనుగోలు శక్తి లేని కుటుంబాలకు ప్రభుత్వ సహాయం ముందుగా అందాలన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో చాలామంది పేదలకు ఏ పథకానికి ఎలా దరఖాస్తు చేసుకోవాలి, ఎవరిని సంప్రదించాలి అనే విషయాలపై అవగాహన కల్పిస్తూ వారికి అధికారులు మార్గదర్శకులుగా ఉండాలని మంత్రి సూచించారు. తహసీల్దార్లు, ఎంపీడీఓలు, రేషన్ డీలర్లు, పంచాయతీ కార్యదర్శులు, స్థానిక ప్రజాప్రతినిధులు బాధ్యత తీసుకొని అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు.

రేషన్ కార్డులతో పాటు ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాలు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. మహిళలందరూ స్వయం సహాయక సంఘాల్లో చేరి ప్రభుత్వం కల్పిస్తున్న ఆర్థిక అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అర్హులైన ఒంటరి మహిళలు, వితంతువులకు పింఛన్లు అందించడంతో పాటు తలసేమియా బాధితులకు కూడా పింఛన్ సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. పేదల కష్టాలు, కన్నీళ్లు తుడిచి వారి జీవితాల్లో భరోసా కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్ రావు, ఆర్డీవో కృష్ణవేణి, సివిల్ సప్లై అధికారి షా ఫైజల్ హుస్సేని,
డి యం కృష్ణవేణి, ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి, సంబధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 31 సర్వీసులతో భోగాపురం

విజయనగరం, ఆగస్టు 15 భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంలో సరికొత్త సందడి నెలకొంది. ఈనెల 17 నుంచి పూర్తిస్థాయిలో విమాన సర్వీసులు ప్రారంభం అవుతాయి. ఈనెల 1న ప్రధాని నరేంద్ర మోడీ ఈ విమానాశ్రయాన్ని జాతికి అంకితం చేసిన సంగతి తెలిసిందే. అయితే 17 నుంచి విమాన రాకపోకలు ప్రారంభం అవుతాయని పౌర విమానయాన ఇప్పటికే ప్రకటన చేసింది. అయితే దానికి కేవలం రెండు రోజుల గడువు మాత్రమే ఉంది. ప్రైవేటు ఎయిర్లైన్స్ సైతం తమ సర్వీసులను ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాయి. అయితే తొలి రోజు ఏకంగా 31 సర్వీసులను నడప నుంది ఇండిగో ఎయిర్లైన్స్. హైదరాబాద్, తిరుపతి, బెంగళూరు, చెన్నై సహా పలు నగరాలకు ఈ విమానాలు నడవనున్నాయి. తన తొలి రోజు సర్వీస్ లను ప్రకటించింది ఇండిగో ఎయిర్లైన్స్.ఈనెల 16 అర్ధరాత్రి నుంచి విశాఖ ఎయిర్పోర్ట్ నుంచి విమాన సర్వీసులు రద్దు అవుతాయి. అక్కడ నుంచి సేవలందించే విమానాలన్నీ భోగాపురం నుంచి మొదలవుతాయి. ఈ క్రమంలో విమాన సర్వీసుల రాకపోకలపై ఎయిర్లైన్స్ సంస్థలు ఒక్కొక్కటి షెడ్యూల్ విడుదల చేస్తున్నాయి. ఈ క్రమంలో ఇండిగో విమానయాన సంస్థ తొలి రోజు 31 సర్వీసులను ప్రారంభించనున్నట్లు తెలిపింది. భోగాపురం నుంచి ఆరోజు ఉదయం 8:55, 10:40, మధ్యాహ్నం ఒంటిగంట, సాయంత్రం 4:25, రాత్రి 7:20, 8:40, 9 20 గంటలకు విమానాలు బయలుదేరనున్నాయి. భోగాపురం నుంచి ఢిల్లీకి ఉదయం 8:20, రాత్రి 10:45? బెంగళూరుకు మధ్యాహ్నం 2:55, రాత్రి 9:10, చెన్నైకి మధ్యాహ్నం 12:15, సాయంత్రం 6:35.. కోల్కత్తా కు రాత్రి 7:50, ముంబైకి మధ్యాహ్నం 3:05, తిరుపతికి మధ్యాహ్నం 1:50 గంటలకు విమానాలు అందుబాటులోకి వస్తాయని ఇండిగో తెలిపింది మరోవైపు ఎయిర్ ఇండియా కూడా అక్టోబర్ 24 వరకు భోగాపురం నుంచి నడిచే విమానాల షెడ్యూల్ ను ప్రకటించింది. హైదరాబాదు నుంచి భోగాపురం మధ్య రోజుకు ఐదు సర్వీసులు.. బెంగళూరు నుంచి భోగాపురం మధ్య రోజుకు రెండు సర్వీసులు నడపనుంది. ఆది, శుక్రవారం మినహా మిగిలిన ఐదు రోజులు మరో సర్వీస్ అందుబాటులో ఉంటుంది. విజయవాడ నుంచి భోగాపురం మధ్య రోజుకు నాలుగు సర్వీసులు నడవనున్నాయి. భోగాపురం ఎయిర్పోర్ట్ నుంచి కమర్షియల్ సర్వీసులో తొలి విమానం సింగపూర్ కు వెళ్లనుంది. ఆగస్టు 16న రాత్రి 11:05 గంటలకు స్కూట్ ఎయిర్లైన్స్ విమానం భోగాపురం లో ల్యాండ్ అవుతుంది. ఈ విమానం గంట తర్వాత 12:05 గంటలకు సింగపూర్ బయలుదేరుతుం

## మర్పల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మల సురేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి ఆగస్టు 15 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ జండా ఆవిష్కరణ సంబరాలు నిర్వహించినట్టు మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల సురేష్ యాదవ్ తెలిపారు దేశ స్వాతంత్రం కోసం పోరాడిన మహానుభావుల చాగలను స్మరిస్తూ 15 ఆగస్టు 80వ స్వాతంత్ర దినోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల సురేష్ యాదవ్, స్థానిక సర్పంచ్ మధుగు రామేశ్వర్ ,పెద్దలు సుభాష్ యాదవ్, ఉప్పరి నాగేష్, మహమ్మద్ సలీమో ద్దీన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సురేష్, యూత్ లీడర్ లడ్డు, దివాకర్, మొహమ్మద్ గావు సోదీన్, వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్ రతాన్, శీను, నరసింహులు యాదవ్, పాండురంగారెడ్డి, చంద్రన్న, నారాయణరెడ్డి, చంద్రశేఖర్ మారుతి భరత్ శివ పెద్దలు సీనియర్ నాయకులు యువకులు పాల్గోన్నారు

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు. పాల్గొన్న ఎమ్మెల్యే మాణిక్‌రావు



**జహీరాబాద్, ఆగస్టు 15 ప్రజాబలం ప్రతినిధి:** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జహీరాబాద్ నియోజకవర్గంలో శనివారం జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు సంస్థలు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో మాణిక్‌రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందనం చేశారు. అనంతరం పలువురికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం త్యాగాలు చేసిన మహనీయుల సేవలను స్మరించుకున్నారు. ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో దేవుజా, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ దశరథ్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో మహేందర్‌రెడ్డి జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొని జాతీయ పతాకానికి వందనం చేశారు.

# సీఎం సభను విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు...

## సంగారెడ్డి డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 15(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:** సంగారెడ్డి/సీఎం రేవంత్ సభను విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు సభ విజయవంతం కోసం కష్టపడ్డ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ కార్యకర్తలకు, ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మంత్రులు దామోదర్ రాజనర్సింహ, ఉత్తమ్ కుమార్ రెడ్డి లకు ప్రత్యేక ధన్యవాదాలు ఈ కార్యక్రమాన్ని అన్ని తానై ముందుండి నడిపిన జగ్గారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు ప్రతిష్టాత్మకమైన స్మార్ట్ రేషన్ కార్డు పంపిణీ కార్యక్ర మాన్ని సంగారెడ్డి నుండి ప్రారంభించడం సంగారెడ్డి ప్రజలకు గర్వ కారణం రాష్ట్రం లో స్మార్ట్ రేషన్ కార్డుల తో పాటు పెన్షన్ ల పంపిణీ కార్యక్రమం చేపట్టడం సంతోష కరం అని అన్నారు.

# సత్తుపల్లిలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




**సత్తుపల్లి, ప్రజాబలం ప్రతినిధి ఆగస్టు 15:** పట్టణంలోని పలు ప్రాంతాల్లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వివిధ కార్యక్రమాల్లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్న ఆయన.. దేశభక్తి, ఐక్యత, ప్రజాసేవ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. దేశ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని సూచించారు.

కార్యక్రమాల్లో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ రెహానా కమల్ పాషా, మున్సిపల్ వైస్ చైర్మన్ బొంతు సుమలత వేణు, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, మున్సిపల్ కౌన్సిలర్లు, పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ ప్రెస్‌క్లబ్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు కొలిపాక నర్సయ్య



**వేములవాడ, ఆగస్టు 15 (ప్రజాబలం ప్రతినిధి):** దేశభక్తి, జాతీయ సమైక్యతను చాటుతూ వేములవాడ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే) హెచ్-143 రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు సయ్యద్ లాయక్ పాషా, వేములవాడ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు కొలిపాక నర్సయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు జర్నలిస్టులు, ప్రెస్‌క్లబ్ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

ఈ సందర్భంగా ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు కొలిపాక నర్సయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా, అనంతరం జర్నలిస్టులంతా కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు. దేశభక్తిని చాటుతూ "జై జవాన్.. జై కిసాన్.. వందేమాతరం.. భారత్ మాతాకీ జై" అంటూ నినాదాలు చేశారు. అనంతరం మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, భగత్‌సింగ్ తదితర మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు సయ్యద్ లాయక్ పాషా, వేములవాడ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు కొలిపాక నర్సయ్య మాట్లాడుతూ.. ఎందరో మహనీయుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే నేడు దేశ ప్రజలు స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నారని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన మహాత్మా గాంధీ, భగత్‌సింగ్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌తో పాటు అనేక మంది స్వాతంత్ర్య సమరయోధుల సేవలు, త్యాగాలు భారతీయుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు.

స్వాతంత్ర్యం కోసం పోరాడి అమరులైన లక్షలాది మంది స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవడం ప్రతి భారతీయ పౌరుడి బాధ్యత అని వారు అన్నారు. మహనీయులు కలలుగన్న సమసమాజ స్థాపన, సామాజిక న్యాయం, సమానత్వం, సోదరభావం వంటి విలువలను పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. దేశ ప్రగతి కోసం యువతలో దేశభక్తి, సామాజిక బాధ్యత మరింత పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో పాత్రికేయుల పాత్ర అత్యంత కీలకమైందని వారు పేర్కొన్నారు. ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు ప్రభుత్వాలు, ప్రజలకు మధ్య వారధిగా జర్నలిస్టులు నిరంతరం పనిచేస్తున్నారని తెలిపారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలు, ప్రజా సమస్యలను ప్రజల దృష్టికి తీసుకురావడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తోందన్నారు. దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పాత్రికేయులు తమ వృత్తి బాధ్యతలను మరింత సమర్థవంతంగా నిర్వర్తించాలని ఆకాంక్షించారు.

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశ సమగ్రత, ఐక్యత, ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని, సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, సోదరభావం పెంపొందించేలా ముందుకు సాగాలని వారు సూచించారు. దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి ప్రపంచంలో మరింత ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ అలీ, ముఖ్య సలహాదారులు కొత్వాల్ శ్రీనివాస్, జితేందర్‌రావు, నేరెళ్ల కమలాకర్, ఉపాధ్యక్షులు సీహెచ్ దేవరాజు, వొరగంటి విష్ణు, కోశాధికారి పంపరి నాగరాజు, సీనియర్ పాత్రికేయులు జిల్లా రమేష్, కంటాల విజయ్, సెక్రటరీ ఫహద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ జింక శ్రీధర్, దెబ్బేటి ప్రవీణ్, శ్రీరామోజు వేణు, సంటి రాజేందర్, కొడెం గంగాధర్, షబ్బీర్, పండుగ స్వామి, ఆసిమ్, లక్ష్మణ్, వేణు, బండి హరీష్, ఇమ్రాన్, సోహెల్, అజరొద్దీన్, శివ, బుస్స కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు -- దేవస్థానం, సబ్ రిజిస్టార్ కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణ



**వేములవాడ, ఆగస్టు 15 (ప్రజాబలం ప్రతినిధి):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలోని భీమేశ్వర సదన్‌లో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం 8:15 గంటలకు ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎల్. రమాదేవి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండాకు గౌరవ వందనం సమర్పించారు. ఈవో కార్యక్రమ స్థలానికి చేరుకోగానే ఎస్పీఎఫ్ సిబ్బంది గార్డ్ ఆఫ్ ఆనర్‌తో ఘన స్వాగతం పలికారు. అనంతరం జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో ఎల్. రమాదేవి మాట్లాడుతూ, భారతదేశానికి స్వాతంత్ర్యం ఎంతోమంది మహనీయుల త్యాగాలు, పోరాటాలు, అంకితభావం ఫలితంగా లభించిందని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి భారతీయుడు స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. దేశ సరిహద్దుల్లో సైనికులు దేశ రక్షణ కోసం అంకితభావంతో విధులు నిర్వహిస్తున్నట్లే, ఆలయ ఉద్యోగులు కూడా భక్తులకు సేవ చేయడంలో అదే నిబద్ధత, బాధ్యతతో పనిచేయాలని సూచించారు. దేవస్థానం అభివృద్ధికి ప్రతి ఉద్యోగి సమష్టిగా కృషి చేయాలని అన్నారు. శ్రావణమాసం ప్రారంభమైన నేపథ్యంలో అధిక సంఖ్యలో భక్తులు వేములవాడకు వచ్చే అవకాశం ఉన్నందున, వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా దర్శనం, వసతి, తాగునీరు, పారిశుద్ధ్యం తదితర సౌకర్యాలను సమర్థవంతంగా అందించాలని అధికారులను ఆదేశించారు.



సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలోనూ వేడుకలు

వేములవాడ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలోనూ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సబ్ రిజిస్టర్ విజయ్ భాస్కర్ జాతీయ జెండాను ఆవిష్కరించి దేశభక్తిని చాటుకున్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ సమగ్రత, ఐక్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యాలయ సిబ్బంది పరస్పరం స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

ఈ కార్యక్రమాల్లో దేవస్థానం డీఈఓ నవీన్, ఈఈ రాజేష్, ఆలయ అధికారులు, ఉద్యోగులు, వేద పండితులు, అర్చకులు, హోంగార్డులు, భక్తులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## 80 స్వాతంత్ర దినోత్సవాన్ని జరు పుకోవడం ఎంతో సంబరంగా ఉంది: కూకట్పల్లి మాజీ ఎమ్మెల్యే వెంకటేష్ యాదవ్





**శేర్లింగంపల్లి (ప్రజాబలం ప్రతినిధి నరేష్) ఆగస్టు 15** శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధి లోని మియాపూర్ బస్ బాడీ యూనిట్ ఎదురుగా నియోజకవర్గ మహిళా శక్తి అధ్యక్షురాలు సంగీత ఆధ్వర్యంలో శనివారం రోజు 80 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన జెండా కార్యక్రమానికి కూకట్పల్లి మాజీ ఎమ్మెల్యే వెంకటేష్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై జెండాను ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా మాజీ ఎమ్మెల్యే వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ స్వాతంత్రం తీసుకొచ్చేందుకు మన పూర్వీకుల త్యాగఫలమే అని తెలియజేశారు నేటి ప్రభుత్వం ప్రతి ఒక్కరు జాతీయ జెండా పండుగ విధానాన్ని కిందిస్థాయి నుండి ప్రతి ఒక్కరికి తెలియపరచవలసిన బాధ్యత నేటి యువకులు మీడియా రంగాలపై ఉందని తెలియజేశారు. నిరుపేదలైన వారికోసం కాంగ్రెస్ ప్రభు త్వం డబుల్ బెడ్ రూమ్ మరెన్నో పథకాలను తీసుకొచ్చి వారికి అర్హతల
ను బట్టి అందించేందుకు కసరత్ చేస్తుం దన్నారు. భారత దేశానికి స్వాతం త్రం వచ్చిన సందర్భంగా జండావందన కార్యక్రంలో మనం అందరం పాల్గొనడం ఆనందంగా ఉందని అలాగే మన వంతు గా చెడు సావసాలకు వ్యసనాలకు బాని సలుగా కావద్దని సమాజంలో డ్రగ్స్ రహిత తెలంగాణ రాష్ట్రమే పోలీస్ వ్యవస్థ తక్షణ కర్తవ్యంగా పనిచేస్తు
న్నా యని తెలిపారు.
ప్రతిఒక్కరు దేశాన్ని ప్రేమిచాలని ఈ జండా పండుగలో ప్రతి ఒక్కరు పాల్గొని దేశభక్తిని చటాడం ఎంతో సంబరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నిజాం పేట్ ఫైనాన్సర్ రవీందర్ రెడ్డి,జర్న లిస్టులు మారుతికుమార్,శేఖర్ యాదవ్,సంగీత,సత్తెమ్మ,నిర్మలమ్మ మియాపూర్ లక్ష్మి, సుభాష్ చంద్రబో స్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర సమరయోధులు త్యాగాలను స్మరించుకోవాలి జాతీయ జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆగస్టు 15 ప్రజాబలం:**వైరా మున్సిపాలిటీ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను రాందాస్ నాయక్ ఆవిష్కరించి స్వాతంత్ర ఫలాలను గురించి వివరించారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాప చంద్రకళ జాతీయ జెండాను ఎగరవేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్రం కోసం ఎందరో మహనీయులు తమ ప్రాణాలు సైతం త్యాగం చేసి సాధించిన స్వేచ్ఛను ప్రతి ఒక్కరూ గౌరవించాల్సిన బాధ్యత ఉందన్నారు మహాత్మా గాంధీ భగత్ సింగ్ సుభాష్ చంద్రబోస్ అల్లూరి సీతారామరాజు తదితర స్వతంత్ర సమరయోధులు త్యాగాలను స్మరించుకుంటూ దేశభక్తి కోసం ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు , వైరా పట్టణ ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘాల బలోపేతమే లక్ష్యం రైతులకు అండగా నిలిచేలా సంఘాల అభివృద్ధి: ఎమ్మెల్యే మాణిక్‌రావు



**జహీరాబాద్, ఆగస్టు 15 ప్రజా బలం ప్రతినిధి:** సహకార సంఘాలను బలోపేతం చేసి రైతులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. జరా సంఘం మండలంలోని చీలమామిడి పంచాయతీ పరిధిలోని అనంతసాగర్ శివారులో రూ.30 లక్షల వ్యయంతో నిర్మించిన ఏడాకులపల్లి పీఏసీఎస్ నూతన భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నష్టాల్లో ఉన్న ఏడాకులపల్లి సొసైటీతో పాటు ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్‌ను మాజీ డీసీఎంఎస్ ఛైర్మన్ మల్కాపురం శివకుమార్ సమర్థవంతమైన నాయకత్వంతో లాభాల బాట పట్టించారని ప్రశంసించారు. రైతులకు ఎరువులు, విత్తనాలు, రుణ సదుపాయాలను సకాలంలో అందిస్తూ సహకార సంఘాలను అభివృద్ధి పథంలో నడిపించారని పేర్కొన్నారు.రైతుల అవసరాలను గుర్తించి సేవలందించే నాయకత్వం ఉంటే సహకార సంఘాలు మరింత అభివృద్ధి చెందుతాయని ఎమ్మెల్యే అన్నారు. సంఘాల ద్వారా అందుతున్న సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.
కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ గుండప్ప, మాజీ ఆత్మ చైర్మన్ విజయ్‌కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ తంజీం, వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు, సర్పంచులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, సొసైటీ సభ్యులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## ఎస్ ఎస్ చెరుకూరిలో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా.



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆగస్టు 15 ప్రజాబలం:**భారతదేశపు 80 స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఖమ్మంలోని ఎస్ ఎస్ చెరుకూరి కార్యాలయంలో మువ్వన్నెల జెండా ఆవిష్కరించారు. కార్యాలయం మేనేజర్ శ్రీనివాస్ చేతుల మీదుగా జెండాను ఆవిష్కరించి సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ స్వాతంత్రం కోసం ఎందరో మహానీయులు చేసిన త్యాగాలను మరణాలను స్వాతంత్రం సాధించిన విధానాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా స్వాతంత్ర సమరయోధులను స్మరించుకుంటూ దేశభక్తి ఐక్యత ప్రజాసేవస్ఫూర్తితో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం దేశ స్వాతంత్రం కోసం మరణించిన వారికి నివాళు లర్పించారు. దేశ అభివృద్ధిలో యువత కీలకపాత్ర పోషించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాల సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### జాతీయ జెండా ఆవిష్కరించి పోలీసు గౌరవ వందనం స్వీకరించిన ప్రభుత్వ సలహాదారు డా. కె. కేశవరావు












**మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం,ఆగస్టు 15:**మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (పబ్లిక్ అఫైర్స్) డా. కె. కేశవరావు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు.

ఈ సందర్భంగా డా. కె. కేశవరావు మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు తమ జీవితాలను పణంగా పెట్టారని, వారి త్యాగాలను స్మరించుకుంటూ వారికి, వారి కుటుంబాలకు కృతజ్ఞతాపూర్వకంగా జోహార్లు అర్పించారు. వారి త్యాగాల ఫలితంగానే మనకు స్వాతంత్ర్యం లభించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.

తెలంగాణ రాష్ట్రం ఆర్థిక, సామాజిక, పరిపాలనా రంగాల్లో అభివృద్ధి సాధించేలా నిర్దేశించుకున్న లక్ష్యాల దిశగా ముందుకు సాగుతోందన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజా పాలనను కొనసాగిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ, అభివృద్ధి పథకాలను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

గృహజ్యోతి, రేషన్ కార్డుల పంపిణీ, లబ్ధిదారులకు సన్నబియ్యం అందజేత వంటి కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ బస్తీ దవాఖానాల ద్వారా ప్రజలకు నిరంతర వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని వసతి గృహాల్లో మౌలిక వసతులతో పాటు పుస్తకాలు, యూనిఫాంలను అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధులకు ఘన సన్మానం

వేడుకలకు హాజరైన స్వాతంత్ర్య సమరయోధులు

జానాభాయ్, రాజారెడ్డిలను ప్రభుత్వ సలహాదారు డా. కె. కేశవరావు, జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి, డీసీపీ సురేష్ కుమార్, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, విజయేందర్ రెడ్డిలు శాలువాలతో ఘనంగా సత్కరించారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

విద్యాశాఖ ఆధ్వర్యంలో కీసర ఎంజీపీటిబీసీ, శామీర్‌పేట్ జెడ్‌పీహెచ్‌ఎస్, ఉప్పల్ టీజీఎంఆర్, మేడిపల్లి జెడ్‌పీహెచ్‌ఎస్, గిరిజన హాస్టల్, కుత్బుల్లాపూర్ ఎస్సీ వెల్ఫేర్ విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థుల నృత్య ప్రదర్శనలు చూపరులను అలరించాయి. ఉత్తమ ప్రదర్శనలు ఇచ్చిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి చేతుల మీదుగా మెమెంటోలు అందజేసి అభినందించారు.

ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు

జిల్లాలో ఉద్యోగ ధర్మాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తూ ఉత్తమ సేవలు అందించిన జిల్లా అధికారులు, ఉద్యోగులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి, డీసీపీ సురేష్ కుమార్, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, విజయేందర్ రెడ్డిలతో కలిసి ప్రశంసాపత్రాలను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మాలతి, డీఈఓ రేణుక, కలెక్టరేట్ పరిపాలన అధికారి సీతారాం, ఇన్‌చార్జ్ డీఆర్డీఓ పీడీ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, విద్యార్థులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## అందోల్ జోగిపేట మున్సిపల్ ఆఫీసులో ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 15 (ప్రజాబలం ) సంగారెడ్డి జిల్లా** :స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని అందోల్ జోగిపేట మున్సిపల్ లో శనివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు.
ఈ సందర్భంగామున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల స ్ త ్ య న ా ర ా య ్ ణ (చిట్టిబాబు)మాట్లాడుతూఎందరో స్వాతంత్ర్య సమరయోధులత్యాగాలు, పోరాటాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాయువులు పీలుస్తూ స్వాతంత్ర్య ఫలాలను అనుభవిస్తున్నామని అన్నారు. దేశస్వాతంత్ర్యం కోసం, ప్రాణత్యాగం చేసిన మహనీయుల సేవలను ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ స్మరించుకోవడం మన బాధ్యత అని పేర్కొన్నారు,స్వాతంత్ర్య సమరయోధులఆశయాలకు, అనుగుణంగా దేశ ప్రగతికి ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని ఆయన పిలుపునిచ్చారు, ప్రతిపౌరుడు తన బాధ్యతను గుర్తించి, దేశ అభివృద్ధిలో భాగస్వామి కావాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు), మున్సిపల్ కమిషనర్ తిరుపతి, కౌన్సిలర్ రాచకొండ జ్యోతి, ప్రదీప్ గౌడ్, తిరుమల కల్పన హరికృష్ణ గౌడ్, కొత్తగోళ్ళ మాధవి శ్రీనివాస్ యాదవ్, రాచకొండ నాగరత్నం గౌడ్, కౌన్సిలర్ తోట్ల రామకృష్ణ, కౌన్సిలర్ పట్లోళ్ల రేఖ ప్రవీణ్, కౌన్సిలర్ సరస్వతి, కౌన్సిలర్ కౌషికి శేఖర్, కౌన్సిలర్ పట్లోళ్ల శ్రీనివాస్, కౌన్సిలర్ గడ్డి అరుణ్ కుమార్, కౌన్సిలర్ ఉర్మిల దుర్గయ్య, కౌన్సిలర్ పట్లూరి శివశంకర్, కోఆప్షన్ మెంబర్లు, ఆత్మ కమిటీ డైరెక్టర్లు, మున్సిపల్ సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు....

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎంపీపీ దొడ్డ.



**ఖమ్మం/తల్లాడ ఆగస్టు15 ప్రజాబలం:** తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు శనివారం పలు కుటుంబాలను పరామర్శించారు.

స్థానిక బీసీ కాలనీలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన చల్లా జ్యోతి ఈరోజు ఆమె దశదిన కార్యక్రమం వారి గృహంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై అమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

అదే కాలీనికి చెందిన తురక పెద్దబ్రహ్మం అనారోగ్యంతో శనివారం ఉదయం మృతి చెందారు. విషయం తెలుసుకొన్న మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు వెంటనే ఆ గ్రామ సర్పంచ్ గొడ్ల ప్రభాకర్,మరి కొంతమంది స్థానిక నాయకులతో కలిసి పెద్దబ్రహ్మం గృహానికి చేరుకొని పెద్దబ్రహ్మం మృతదేహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం కల్పించారు.

ఈ కార్యక్రమంలో ఆ గ్రామ సర్పంచ్ గొడ్ల ప్రభాకర్,గోపాలపేట ఉప సర్పంచ్ శనక్కాయల సత్యనారాయణ, సీనియర్ నాయకులు పులి వెంకట నరసయ్య, గోపాలపేట మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నరసింహారావు, పాత్రికేయులు ఉపేందర్,యూత్ నాయకులు గొడ్ల జాన్ వెస్లీ,ఇస్నపల్లి చిన్న కృష్ణ,నగేష్, నరసింహారావు తదితరులు ఉన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్ఫూర్తిగా యువత దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలి.. శ్రీరంగం ఇందుమతి



**కూకట్పల్లి (ప్రజాబలం) ఆగస్టు 15:** స్వరాజ్యమే లక్ష్యంగా అహింస పద్ధతిలో నాడ అనుసరించిన విధానాలు, చేసిన పోరాటాలు నేటికీ స్ఫూర్తిదాయకం శ్రీరంగం ఫౌండేషన్ కో చైర్పర్సన్ శ్రీరంగం ఇందుమతి. చందానగర్ లోని సరస్వతీ విద్యామందిర్ పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా శ్రీరంగం ఫౌండేషన్ కో చైర్పర్సన్ శ్రీరంగం ఇందుమతి హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి, స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించారు. విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు ఉత్తేజ పూర్వకమైన దేశ భక్తి గేయాలతో అందరిని అలరించాయి. ఈ సందర్భంగా శ్రీరంగం ఇందుమతి మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలపై ఎంతో నమ్మకంతో వారి భవిష్యత్తు కోసం కష్టపడుతున్నారని అన్నారు. వారి నమ్మకాన్ని ఎక్కడా వమ్ము చేయకుండా విద్యార్థులు క్రమశిక్షణతో, పట్టుదలతో చదువుకోవాలని సూచించారు, బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, వారు కలలుగన్నస్వేచ్ఛాయుత, సమానత్వ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరం కృషి చేద్దాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన భారతి స్వచ్ఛంధ సంస్థ కమిటీ సభ్యుడు నరేంద్రప్రసాద్, పాఠశాల కమిటీ సభ్యులు నాగభూషణరావు,రాంచంద్రా రెడ్డి శ్రీరంగం ఫౌండేషన్ సభ్యులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## పంచలింగాల్ లో ఎస్.కె.ఆర్ ట్రస్ట్ ఆద్వర్యములో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బూట్లు పంపిని




**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి ఆగస్టు 15 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం పంచలింగాల్ గ్రామంలో 15 ఆగస్టు పండగ 80వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగాఎస్ కే ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ అవార్డు గ్రహీ త కొండల్ రెడ్డి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బూట్లు పంపిణీ చేసినట్టు తెలిపారు ప్రభుత్వ పాఠశాలలో నిరుపేద విద్యార్థులు కార్యకష్టం చేసి తల్లితండ్రులు విద్యార్థులను చదివిస్తూ ఉంటారు కాబట్టి అలాంటి విద్యార్థులు బూట్లు వేసుకోవాలని చాలామంది విద్యార్థుల్లో కోరికగా మిగిలిపోతూ ఉంటుంది అలాంటి




విద్యార్థులు కూడా నేటి సమాజంలో హ్యాపీగా సంతోషంగా ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం ఇచ్చిన యూనిఫామ్ ధరించుకొని ఎస్ కే ఆర్ ట్రస్ట్ ద్వారా ఇచ్చిన బూట్లు ధరించుకొని చక్కగా విద్యార్థులందరూ ఒకే మాదిరిగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాభ్యాసం కొనసాగించాలని ఎక్కడ కూడా విద్యార్థులు మానసికంగా భౌతికంగా గాయపడకూడదని నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని విద్యార్థుల కు షూ పంపిణీ చేయడం జరుగుతుందని ఎస్ కె ఆర్ ట్రస్ట్ కొండల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు పాఠశాలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేస్తూ షూ పంపిణీ కార్యక్రమం చేయడం జరిగిందని తెలిపారు కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు గ్రామ సర్పంచ్ బి మహేందర్ ,ఉప సర్పంచ్ ఆంజనేయులు గౌడ్, యువజన సంఘాల నాయకులు యువకులు పెద్ద ఎత్తున స్వాతంత్ర దినోత్సవ సంబరాలో పాల్గొన్న టుతెలిపారు

## సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయమే ప్రభుత్వ పాలన లక్ష్యం

# మంత్రి దామోదర రాజనర్సింహ









**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 15 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా** :నెహ్రూ, ఇందిరమ్మ అందించిన సంక్షేమ స్ఫూర్తితో తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. రాష్ట్ర ప్రగతిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలనిపిలుపునిచ్చారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో శనివారం నిర్వహించిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం మంత్రి ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం,సిద్ధించిందని వారి త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలన్నారు. సమరయోధుల ఆశయాలకుఅనుగుణంగా దేశ, రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషిచేయాలనికోరారు. పేదలు, మహిళలు, రైతులు, యువత, విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ద్వారా ప్రజలకు మెరుగైనసేవలు,,అందుతున్నాయని తెలిపారు. మహిళా సాధికారతకు రూ. 225 కోట్ల రుణాల పంపిణీ మహిళా సాధికారతలో భాగంగా జిల్లాలోని స్వయం సహాయక సంఘాల సభ్యులకు రూ. 225 కోట్ల విలువైన బ్యాంకు లింకేజీ రుణాల చెక్కును మంత్రి పంపిణీ చేశారు. మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించి కుటుంబ ఆర్థిక పరిస్థితులను మెరుగు పరుచుకోవడంతో పాటు చిన్నతరహా వ్యాపారాలు, స్వయం ఉపాధి కార్యక్రమాలు చేపట్టి అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. జిల్లాలో అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రగతిని ఈసందర్భంగావివరించారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలకు ప్రశంసలు స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులు ప్రదర్శించినదేశభక్తి, సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను విశేషంగాఆకట్టుకున్నాయి అద్భుతంగా ప్రదర్శనలు ఇచ్చిన విద్యార్థులకు మంత్రి ప్రశంసా పత్రాలనుఅందజేసిఅభినందించారు, ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, టీజీఐఐసీ మాజీ చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, ఫుడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఫహీం, అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి, అదనపు కలెక్టర్లు సంగీత, పాండు, జిల్లా గ్రంథాలయసంస్థచైర్మన్ అంజయ్య,ఇతరప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, పోలీసు అధికారులు,విద్యార్థులు,ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు......

## నిరుద్యోగ యువతకు శుభవార్త

## మంత్రి దామోదర్ రాజనర్సింహ కృషికి ఫలితం!



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 15 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా** :ఆందోల్ నియోజకవర్గ నిరుద్యోగ యువత విజ్ఞప్తికి స్పందించిన రాష్ట్ర ఆరోగ్య, వైద్య ఒ కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ సి. దామోదర్ రాజనర్సింహ, పోలీస్ కానిస్టేబుల్ నియామకాల్లో వయోపరిమితి పెంచాలని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డిని కోరుతూ 06-08-2026న ప్రత్యేకంగా లేఖ రాశారు. దీర్ఘకాలంగా పోలీస్ నియామకాలు లేకపోవడంతో వయోపరిమితి దాటి ఉద్యోగ అవకాశాన్ని కోల్పోతున్న వేలాది మంది నిరుద్యోగ యువతకు ,న్యాయం చేయాలని, ఒక్కసారి వయోపరిమితి సడలింపు కల్పించాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ, ముఖ్యమంత్రిని కోరారు. మంత్రి విజ్ఞప్తి, చొరవకు సానుకూల స్పందనగా తెలంగాణ ప్రభుత్వం తాజాగా మరో 2 సంవత్సరాల వయోపరిమితి సడలింపును ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. యువత సమస్యను గుర్తించి, వారి తరపున ముఖ్యమంత్రిని కలిసి లేఖ ద్వారా విజ్ఞప్తి చేసి, సమస్య పరిష్కారమయ్యే వరకు చొరవ చూపిన మంత్రి శ్రీ దామోదర్ రాజనర్సింహకు యువత కృతజ్ఞతలు, తెలుపుతున్నారు యువతకుఅండగా ఉద్యోగ అవకాశల కోసం నిరంతరం కృషి చేస్తూ,ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తున్న నాయకుడు దామోదర్ రాజనర్సింహ..

## సత్తుపల్లి ఏఎస్ఐకు విధి నిర్వహణలో ప్రశంసా పత్రం



**సత్తుపల్లి, ప్రజాబలం ప్రతినిధి ఆగస్ట్ 15:** 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఖమ్మం పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సత్తుపల్లి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ గాదె ప్రతాపరెడ్డికి ప్రశంసా పత్రం అందించారు.

విధులను సక్రమంగా నిర్వర్తిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించినందుకు గాను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేతుల మీదుగా ప్రతాపరెడ్డి ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.

ఈ సందర్భంగా సత్తుపల్లి పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ, టి. శ్రీహరి, ఇన్‌స్పెక్టర్, ఎస్ఐలు వీరప్రసాద్, ప్రదీప్, అశోక్ కుమార్తో పాటు పోలీస్ స్టేషన్ సిబ్బంది ప్రతాపరెడ్డిని అభినందించారు. ప్రజలకు అంకితభావంతో సేవలందిస్తున్న పోలీసు సిబ్బందిని ప్రభుత్వం గుర్తించి ప్రశంసించడం విధి నిర్వహణలో మరింత ఉత్సాహాన్ని కలిగిస్తుందని పోలీస్ అధికారులు పేర్కొన్నారు.

# దేశ నిర్మాణం కోసం విద్యార్థులు దృఢమైన వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవాలి

## ప్రిన్సిపాల్ డాక్టర్ పి. కృష్ణారావు పిలుపు




హైదరాబాద్ ఆగస్ట్ 15, నారాయణగూడలోని భవన్ న్యూ సైన్స్ కళాశాల, 15 ఆగస్టు 2026న భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని , దేశభక్తి మరియు ఉత్సాహంతో జరుపుకుంది.

జాతీయ జెండా ఆవిష్కరణతో వేడుకలు ప్రారంభమయ్యాయి, అనంతరం జాతీయ గీతాలాపన జరిగింది. ప్రిన్సిపాల్ డాక్టర్ పి. కృష్ణారావు సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ, తమ ధైర్యం, త్యాగం మరియు అచంచలమైన నిబద్ధతతో భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన మహనీయ స్వాతంత్ర్య సమరయోధులకు ఘన నివాళులర్పించారు.

తన ప్రసంగంలో ప్రిన్సిపాల్ పి. కృష్ణారావు, "నిజమైన స్వేచ్ఛ బాధ్యతతో వస్తుంది" అని నొక్కిచెప్పారు. అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణం కోసం విద్యార్థులు దృఢమైన వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవాలని, దేశ విలువలను నిలబెట్టాలని, క్రమశిక్షణను పాటించాలని మరియు అంకితభావంతో, పనిచేయాలని ఆయన కోరారు. విద్యార్థులు బాధ్యతాయుత పౌరులుగా మారి, దేశ ప్రగతి మరియు శ్రేయస్సుకు అర్థవంతంగా దోహదపడాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమానికి చైర్మన్, కార్యదర్శి ఒ కరస్పాండెంట్ అయిన డాక్టర్ జైకిషన్ ముఖ్య అతిథిగా హాజరై, కళాశాల విద్యార్థులందరికీ తన హృదయపూర్వక స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. క్రమశిక్షణ, విద్య, శీలం, నవకల్పన మరియు సమాజ సేవ ద్వారా దేశాన్ని బలోపేతం చేయడంలో యువతరం బాధ్యతను ఆయన నొక్కి చెప్పారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా కళాశాల వివిధ క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించింది. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, జట్టు స్ఫూర్తి, క్రమశిక్షణ, ప్రతిభ మరియు పట్టుదలను ప్రదర్శిస్తూ వివిధ ఈవెంట్లలో రాణించారు. కబడ్డీ, ఖో-ఖో మరియు తాడు లాగుడు వంటి బహిరంగ సామూహిక ఈవెంట్లలో ఉత్సాహభరితమైన భాగస్వామ్యం మరియు బలమైన పోటీతత్వం కనిపించాయి. క్యారమ్ మరియు చెస్ వంటి ఇండోర్ ఆటలు విద్యార్థులకు వారి ఏకాగ్రత మరియు వ్యూహాత్మక నైపుణ్యాలను ప్రదర్శించడానికి అవకాశాలను కల్పించాయి. యోగాసనాలు మరియు శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు వేడుకలకు రంగును మరియు సాంస్కృతిక వైభవాన్ని జోడించాయి. విద్యార్థుల ఉత్సాహభరితమైన భాగస్వామ్యం మరియు విజయాలు సంపూర్ణ అభివృద్ధి, శ్రేష్ఠత మరియు మొత్తం వ్యక్తిత్వ నిర్మాణం పట్ల కళాశాల నిబద్ధతను ప్రతిబింబించాయి.

విజేతల అద్భుతమైన ప్రదర్శనలకు గుర్తింపుగా వారికి బహుమతులు అందజేసి సత్కరించారు. ప్రిన్సిపాల్ విజేతలందరినీ అభినందించి, వారి శ్రేష్ఠత సాధనను కొనసాగించి, సంస్థకు మరిన్ని గొప్ప విజయాలు తీసుకురావాలని ప్రోత్సహించారు.

దేశభక్తి, ఐక్యత మరియు జాతీయ నిబద్ధత అనే శక్తివంతమైన స్ఫూర్తితో ఈ వేడుకలు ముగిశాయి. కళాశాల సమాజం "దేశమే ప్రథమం" అనే ఆదర్శాలకు మరియు దేశ పురోగతికి అర్థవంతంగా దోహదపడటానికి తమ అంకితభావాన్ని పునరుద్ఘాటించింది.

# దేశ అభివృద్ధి కి యువత పాలుపంచుకోవాలి

## గ్రేటర్ వారాసిగుడ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

హైద్రాబాద్ ఆగస్ట్ 15 , గ్రేటర్ వారాసిగుడ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర దినోత్సవం సంబరాలు ఘణంగా జరిగాయి. మాజీ కార్పొరేట్ కంది శైలజ జండాను ఎగురవేశారు.




ఈ సందర్భంగా సంఘం ప్రత్యేక సలహాదారులు బొమ్మ నరేందర్ నేత మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. స్వాతంత్ర్య ఫలాలు ప్రతి ఒక్కరికీ అందేలా సమాజంలో ఐక్యత, సోదరభావాన్ని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.

అనంతరం సంఘం మహిళా అధ్యక్షురాలు బల్ల గీత మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో యువత పాత్ర ఎంతో కీలకమని, యువకులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ చదువు, ఉపాధి, సామాజిక సేవపై దృష్టి పెట్టాలని సూచించారు.

యువత తలుచుకుంటే సమాజంలో మంచి మార్పు తీసుకురావచ్చని, సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాల్లో భాగస్వాములై తమకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలని అన్నారు.

ప్రతి యువకుడు బాధ్యతగా వ్యవహరిస్తూ దేశ ప్రగతిలో తన వంతు పాత్ర పోషించాలని కోరారు. కుల, మత భేదాలకు అతీతంగా అందరూ కలిసిమెలిసి ఉంటూ దేశ అభివృద్ధి కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి గోలి జనార్దన్, అల్లి గోవింద్,ముఖ్య అతిధులుగా పూల మారుతి,చిక్క దేవదాసు, అంకం శ్రీకాంత్, ధరణి మ్యాడం,మాయబ్రహ్మ, సంఘ సభ్యులు :పెండం సంతోష్,కడియాల బలరాం, దూస లక్ష్మి బాయి, కూరపాటి సుమలత, చింతకింది సుజాత, బొమ్మ శ్రీధర్, దాసి సునిల్, జక్క శ్రీహరి,దూస స్వదేశి తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిన పూనాలి

## తుమ్మనపల్లి శ్రీనివాసురాష్ట్ర అధ్యక్షులు, లోక్ సత్తా పార్టీ



హైద్రాబాద్ ఆగస్ట్ 15; ఎందరో మహానుభావుల ప్రాణత్యాగాల వల్ల సిద్ధించిన స్వాతంత్ర్య ఫలితాలు సామాన్యులకు దక్కాలని లోక్ సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాసు అన్నారు. 80వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పార్టీ కార్యాలయం ఆవరణలో జాతీయ పతకాన్ని ఆవిష్కరించిన అనంతరం మాట్లాడారు. దేశాభివృద్ధిలో యువతను భాగస్వాములను చేయాలి తప్ప అరాచక రాజకీయ శక్తులతో కాదని. ఎలాంటి వివక్షలకు తావు లేకుండా అందరికీ ఎదిగే అవకాశాలు కల్పిస్తామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 80 స్వాతంత్ర దినోత్సవం వేళ ప్రతిన పూనాలి ఆయన స్పష్టం చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో సరోజాదేవి, శివరామ కృష్ణ, లోహిత్, రంగాచారి, అరుణ్, శ్యాం, అభినవ్,రాజు,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఐ పీ ఎం కార్యాలయం లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవం వేడుకలు



హైద్రాబాద్ ఆగస్ట్ 15; దేశం కోసం ప్రాణాలు అర్పించిన త్యాగదనుల ఫలితమే నేటి స్వాతంత్ర దినోత్సవం అని ఐ పీఎం డైరెక్టర్ శివలీలా అన్నారు. 80 స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని నారాయణ గూడ ఐ పి ఎం కార్యాలయం ఆవరణలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా శివలీలా మాట్లాడుతూ త్యాగద నుల స్ఫూర్తి నిఆదర్శనంగా తీసుకొని దేశంకోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లోతెలంగాణ రీజనల్ స్టాఫ్ అసోసియేషన్

రాష్ట్ర అధ్యక్షులు. ఆర్ నవీన్ కుమార్ ప్రధాన కార్యదర్శి షేక్ మహబూబ్. కార్యదర్శి సయ్యద్ అకరం హుస్సేన్ ఆఫీస్ బేరర్స్ పాల్గొన్నారు.

# హైదరాబాద్ ట్రాఫిక్‌కు రహదారి విస్తరణ కాదు.. సమగ్ర రవాణా ప్రణాళిక అవసరం

## (ప్రతాప్)

హైదరాబాద్ వేగంగా విస్తరిస్తున్న కొద్దీ నగర రహదారులపై ట్రాఫిక్ సమస్య కూడా సంక్లిష్టమవుతోంది. ముఖ్యంగా ఐటీ కారిడార్లలో ఉదయం, సాయంత్రం వేళల్లో కార్యాలయ ఉద్యోగుల ప్రయాణం, వ్యక్తిగత వాహనాల పెరుగుదల, కంపెనీ రవాణా వాహనాల అసమర్థ నిర్వహణ, అక్రమ పార్కింగ్, రహదారి సామర్థ్యానికి మించిన వాహనాల రాకపోకలు తీవ్ర రద్దీకి కారణమవుతున్నాయి. ఫలితంగా ప్రయాణ సమయం పెరగడం, ఇంధన వృథా, కాలుష్యం, ఉత్పాదకత నష్టం వంటి సమస్యలు పెరుగుతున్నాయి.

ఈ పరిస్థితిని మార్చేందుకు సంస్థల స్థాయిలోనే కార్యాచరణ ప్రణాళిక అవసరం. ఒకే ప్రాంతానికి వెళ్లే ఉద్యోగులను సమీప ప్రాంతాల వారీగా సమూహాలుగా విభజించి సామూహిక రవాణా మార్గాలను పునర్వ్యవస్థీకరించాలి. ఒకే మార్గంలో ఖాళీగా లేదా తక్కువ మంది ప్రయాణించే అనేక వాహనాల స్థానంలో అధిక సామర్థ్యం కలిగిన బస్సులను వినియోగించాలి. కార్యాలయాల ప్రారంభ, ముగింపు సమయాలను ఒకేసారి కాకుండా దశలవారీగా అమలు చేయడం ద్వారా గరిష్ఠ రద్దీని తగ్గించవచ్చు.

ప్రజా రవాణాను కార్యాలయాలకు అనుసంధానించడం మరో కీలక పరిష్కారం. మెట్రో, బస్సు కేంద్రాల నుంచి ఐటీ కార్యాలయ సముదాయాలకు ప్రత్యేక అనుసంధాన బస్సులు నడపాలి. ఉద్యోగులకు నెలవారీ రవాణా పాస్‌లు, వాహన భాగస్వామ్యానికి ప్రోత్సాహకాలు కల్పించాలి. కార్యాలయాల వద్ద పార్కింగ్‌ను పెంచడం కంటే ప్రజా రవాణా వినియోగాన్ని ప్రోత్సహించడం ప్రయోజనకరం.

రహదారులపై అక్రమ పార్కింగ్, అనవసరమైన వాహన నిలుపుదల, ఆక్రమణలను కఠినంగా నియంత్రించాలి. సిగ్నళ్లను వాస్తవిక వాహన రద్దీ ఆధారంగా పనిచేసేలా సాంకేతికంగా మెరుగుపరచాలి. ముఖ్య కూడళ్ల వద్ద ప్రత్యేక మలుపులు, పాదచారుల సౌకర్యాలు, సమర్థవంతమైన మార్గ నిర్వహణ చేపట్టాలి.

ట్రాఫిక్ సమస్యకు తాత్కాలిక చర్యలకంటే సంస్థల రవాణా ప్రణాళిక, ప్రజా రవాణా విస్తరణ, సాంకేతిక నిర్వహణ, క్రమశిక్షణతో కూడిన రహదారి వినియోగం సమన్వయమే శాశ్వత పరిష్కారం. హైదరాబాద్ అభివృద్ధికి వేగం ఎంత అవసరమో, ఆ అభివృద్ధిని మోయగల రవాణా వ్యవస్థ అంతకంటే అవసరం.

# తెలంగాణ రైల్వేకు వేగం అవసరం.. అభివృద్ధికి పట్టాలే పునాది

## (హెచ్.ప్రతాప్)

తెలంగాణలో రైల్వే మౌలిక వసతుల విస్తరణకు గత కొన్నేళ్లుగా గణనీయమైన ఊపు వచ్చింది. 2026--27లో రాష్ట్రానికి రైల్వే కేటాయింపులు సగటున ఏటా రూ.886 కోట్లుగా ఉన్న 2009--14 కాలంతో పోలిస్తే రూ.5,454 కోట్లకు పెరిగాయి. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు రూ.47,984 కోట్ల విలువైన రైల్వే పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ఇది ఆశాజనక పరిణామమే అయినా, వేగవంతమైన అమలే తదుపరి లక్ష్యంగా మారాలి.

కొత్త రైలు మార్గాలు, డబ్లింగ్, మల్టీట్రాకింగ్, స్టేషన్ల అభివృద్ధి వంటి పనులు ప్రయాణ సౌకర్యానికే పరిమితం కావు. అవి పరిశ్రమలకు ముడిసరుకు, వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెట్లు, యువతకు ఉపాధి అవకాశాలు, పర్యాటక ప్రాంతాలకు చేరువ వంటి విస్తృత ప్రయోజనాలను అందిస్తాయి. మే 2026లో కాజీపేట--విజయవాడ మార్గంలో 118 కిలోమీటర్ల మల్టీట్రాకింగ్, 21 కిలోమీటర్ల కాజీపేట రైల్ బైపాస్ వంటి పనులు ప్రారంభించడం ఈ దిశలో ముఖ్యమైన ముందడుగు.

అయితే కొన్ని కీలక ప్రాజెక్టులు ఇంకా వేగం అందుకోవాల్సి ఉంది. మానోహరాబాద్--కొత్తపల్లి 151 కిలోమీటర్ల కొత్త రైలుమార్గం భౌతిక పురోగతి 2026 మార్చి నాటికి 72 శాతంగా నమోదైంది. ప్రాజెక్టు వ్యయం రూ.1,160 కోట్ల నుంచి రూ.2,781 కోట్లకు పెరిగింది. మరోవైపు భద్రాచలం రోడ్--డోర్నకల్ డబ్లింగ్ ప్రాజెక్టుకు రూ.770 కోట్లకుపైగా వ్యయం అంచనా కాగా, 2025 అక్టోబరు నాటికి భౌతిక పురోగతి ప్రారంభ దశలోనే ఉంది.

భూ సేకరణ, నిధుల సమన్వయం, రాష్ట్ర వాటా, అనుమతులు వంటి అంశాలు పనుల వేగాన్ని ప్రభావితం చేస్తున్నాయి. మార్చి 2026 నివేదికల ప్రకారం బీబీనగర్--గుంటూరు డబ్లింగ్‌కు అవసరమైన భూమి సేకరణలో పురోగతి లేకపోగా, ముద్ఖేడ్--మెడ్చల్--మహబూబ్‌నగర్--డోన్ డబ్లింగ్ మార్గంలోనూ భూ సేకరణ సవాళ్లు ఉన్నాయి. మానోహరాబాద్--కొత్తపల్లి మార్గంలో రాష్ట్రం నుంచి భూమి అప్పగింత, వ్యయ భాగస్వామ్యానికి సంబంధించిన అంశాలు కూడా ఆలస్యానికి కారణాలుగా నమోదయ్యాయి.

ఇక భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని తెలంగాణ ప్రతిపాదించిన రీజినల్ రింగ్ రైల్వే, వికారాబాద్--కృష్ణా, కల్వకుర్తి--మాచర్ల, డోర్నకల్--గద్వాల, డోర్నకల్--మిర్యాలగూడ మార్గాలకు త్వరితగతిన తదుపరి దశలు పూర్తి చేయాల్సిన అవసరం ఉంది. వీటిలో వికారాబాద్--కృష్ణా మార్గం 122 కి.మీ., డోర్నకల్--గద్వాల 296 కి.మీ. వంటి ప్రతిపాదనలు ఉన్నాయి.

రైల్వే ప్రాజెక్టులకు వేగవంతమైన అనుమతులు, స్పష్టమైన గడువులు, భూసేకరణలో సమన్వయం, నిధుల నిరంతర లభ్యత అత్యవసరం. కేంద్రం--రాష్ట్రం పరస్పర సహకారంతో ఒక్కో అడ్డంకిని నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరిస్తే ప్రాజెక్టుల వ్యయం పెరగకుండా, ప్రజలకు ప్రయోజనాలు త్వరగా అందుతాయి.రైల్వే పట్టాలు కేవలం రైళ్లను నడపవు. అవి ప్రాంతాలను కలుపుతాయి, మార్కెట్లను విస్తరిస్తాయి, పెట్టుబడులను ఆకర్షిస్తాయి, ఉపాధిని సృష్టిస్తాయి. అందుకే తెలంగాణ రైల్వే ప్రాజెక్టులను కేవలం రవాణా పనులుగా కాకుండా రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి దీర్ఘకాలిక పెట్టుబడిగా చూడాలి. వేగంగా నిర్ణయాలు తీసుకుని, వేగంగా పనులు పూర్తి చేయడమే ఇప్పుడు అవసరం.

# బాలికల రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో మహిళా ఫ్యాకల్టీనే నియమించాలి

తెలంగాణ బాలికల రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో మహిళా ఫ్యాకల్టీనే నియమించాలని తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జిలుకర రవికుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. జనగామ జిల్లా కొడకండ్ల మండలంలో బాలికల రెసిడెన్షియల్ కళాశాలలో యుక్త వయసులో ఉన్న విద్యార్థినులను పురుష ఫ్యాకల్టీ మానసికంగా , శారీరకంగా వేధిస్తున్నారని ఆరోపించారు. తక్షణమే వారిని తొలగించి వారి స్థానంలో మహిళా ఫ్యాకల్టీని నియమించాలని నాంపల్లి లోని తెలంగాణ రాష్ట్ర గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి ఉషా రాణిని కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. 2016లో జారీ చేసిన జీవో నెం. 1274 ప్రకారం బాలికల విద్యాసంస్థల్లో మహిళా సిబ్బంది ఉండాల్సి ఉన్నప్పటికీ, కొడకండ్ల బాలికల రెసిడెన్షియల్ విద్యాసంస్థలో 2022 నుంచి పురుష ఫ్యాకల్టీలను నిబంధనలకు విరుద్ధంగా కొనసాగిస్తున్నారని తెలిపారు. ఈ అంశంపై విద్యాశాఖ మంత్రిగా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జోక్యం చేసుకుని బాలికల కళాశాలలో జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలపై విచారణ జరిపి భాద్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిలుకర రవికుమార్ విజ్ఞప్తి చేశారు.

# 80వ స్వాతంత్ర్య దినోత్సవం --

# జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం



అమీర్పేట్ (ప్రజాబలం ప్రతినిధి ) ఆగస్టు 15 బీజేపీ అమీర్‌పేట్ డివిజన్ అధ్యక్షులు అనంత పవన్ కుమార్ ఆధ్వర్యంలో, అమీర్‌పేట్ డివిజన్‌లోని షహీద్ భగత్ సింగ్ విగ్రహం వద్ద 80వ స్వాతంత్ర్య దినోత్సవ జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం దేశభక్తి, ఉత్సాహంతో ఘనంగా నిర్వహించబడింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన దిశా కమిటీ సభ్యులు బురుగుల శ్యామ్ సుందర్ , అమీర్‌పేట్ డివిజన్ కార్పొరేటర్ కేటినేని సరళ మహంకాళి--సికింద్రాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు కాసాని శ్రీశైలం గౌడ్ కి హృదయపూర్వక ధన్యవాదాలు.

అలాగే కార్యక్రమంలో పాల్గొని తమ విలువైన సహకారం అందించిన సీనియర్ నాయకులు రాకేష్ గౌడ్ -- సోషల్ మీడియా ఇన్‌చార్జ్, శ్రీనివాస్ గౌడ్, దర్శన్ సింగ్, నరేందర్ చౌదరి, దశరథ్ గౌడ్, జి. ప్రశాంత్, మధుకర్ గౌడ్, రాజా సింగ్, జన్నా, దుర్గ ప్రసాద్, రాము, అమరేందర్ గౌడ్, శివ ప్రసాద్, అనిల్, శ్రీనివాస్, ఎం. శ్రీనివాస్, సౌజన్య, శిరీష, కళ్యాణి, విజయ్ కుమార్, రమేష్ గౌడ్, రాము, ఉమాకాంత్ గౌడ్, మాలతి గౌడ్, అనిత, మానిలా, లలిత, రేణుక మరియు కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు.

జనరల్ సెక్రటరీ చందు ముదిరాజ్ రజితా రెడ్డి కి వారి విలువైన సహకారానికి ప్రత్యేక ధన్యవాదాలు.

అందరి సమక్షం, సహకారం మరియు దేశభక్తి స్ఫూర్తితో ఈ కార్యక్రమం ఘన విజయాన్ని సాధించింది.

# ఎందరో మహనీయుల త్యాగాల,పోరాటాల ఫలితంగానే మన దేశానికి

# స్వాతంత్ర్యం లభించింది: పీఏసీ చైర్మన్ గాంధీ



శేర్లింగంపల్లి (ప్రజాబలం ప్రతినిధి ) ఆగస్టు 15 శేరిలింగంపల్లి నియోజక వర్గం పరిధి లోని హైదర్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ హబీబ్ భాయి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జెండా కార్యక్రమానికి శేరిలింగంపల్లి శాసనసభ్యులు, పిఏసి చైర్మన్ అర్కిపూడి గాంధీ ముఖ్య అతిథిగా హాజరై జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ... ఎందరో మహనీయుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే మన దేశానికి స్వాతంత్ర్యం లభించిందన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా హైదర్ నగర్ స్టాచు వద్ద ఏర్పాటుచేసిన జాతీయ పతాకాన్ని ఎగరవేసిన వేసిన అనంతరం దేశ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారతీయులు ఒకప్పుడు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని 200 సంవ త్సరాలు వ్యాపారం చేసుకునే అనం తరం పరాయి వలస పాలనను పార దోలి 1947 ఆగస్టు 15న భార తదేశం స్వయంపాలనను సాధించు కుందని తెలిపారు. నిస్వార్థ పోరాట స్ఫూర్తి, దార్శనిక నాయకత్వం,త్యాగంతో కూడిన ప్రజల భాగస్వామ్యమే దేశానికి స్వాతం త్ర్యాన్ని అందించాయని పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధుల సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవా లని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నార్నే శ్రీనివాస్ రావు, కె.పి సీనియర్ నాయకులు మునిరుద్దీన్,శ్రీరామ్నగర్ అధ్యక్షులు చాంద్ పాషా బాయ్,సత్యనారాయణ బ్రహ్మయ్య,యాదుల్,ఫసియుద్దీన్, పోతుల రాజేందర్,చాట్లరవి, షేక్ హబీబ్ బాయ్ మన్సూర్ అలీ,షరీఫ్బాయ్,హమీద్భాయ్,మాణిక్యం,షకీల్,సాదీక్ బాయ్,అశోక్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

# డాన్ బోస్కో స్కూల్లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

# అలరించిన చిన్నారుల నృత్యాలు బహుమతుల ప్రదానం.



ఖమ్మం/తల్లాడ ప్రతినిధి ఆగస్టు 15 ప్రజాబలం:తల్లాడ మండల పరిధిలోని పినపాక గ్రామం డాన్ బోస్కో స్కూల్లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఎంతో ఉత్సాహంగా ఘనంగా నిర్వహించారు. మార్చ్-పాస్ట్ పరేడ్ తో ముఖ్య అతిథి మరియు ఇతర ప్రముఖులకు ఘన స్వాగతం పలికారు.

డాన్ బోస్కో స్కూల్, పినపాక పూర్వ విద్యార్థి అయిన డాక్టర్ మోహన్ రావు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఇతర అతిధులతో కలిసి జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. తన సందేశంలో డా. రావు విద్యార్థులను క్రమశిక్షణ,ఐక్యత మరియు దేశసేవా విలువలను పాటించాలని ప్రేరేపించారు. ఈ వేడుకలకు గురువులు వై.ప్రదీప్ రెక్టర్ ప్రిన్సిపాల్, రాజేష్ ప్యారిష్ ప్రీస్ట్ వైస్ రెక్టర్ ,చంద్ర మోహన్ అడ్మినిస్ట్రేటర్ ,సునీల్ డీన్,

సి. మాధురి స్టాఫ్ కోఆర్డినేటర్

సి. కమల సుపీరియర్, ఆక్సిలియం సేవా సదన్,సి. శాంత ముఖ్య అతిథులుగా హాజరై వేడుకలు పాల్గొన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి నృత్యాలు స్వాతంత్ర్య స్ఫూర్తిని మరియు జాతీయ ఐక్యతను చక్కగా ప్రతిబింబించాయి.




పరీక్షలలో మెరిట్ సాధించిన విద్యార్థులకు తరగతి వారీగా నిర్వహించిన వక్తృత్వ మరియు చిత్రలేఖన పోటీలలో 1వ,2వ మరియు 3వ బహుమతులు గెలుచుకున్న విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.

అనంతరం అందరూ కలిసి ప్రత్యేకతకు గుర్తుగా అతిధులు కేక్ కట్ చేసి పిల్లలతో పంచుకున్నారు. హాజరైన విద్యార్థులు, సిబ్బంది మరియు అతిథులందరికీ స్వీట్లు పంపిణీ చేశారు. చివరగా జాతీయ గీతం ఆలాపనతో మరియు వందన సమర్పణతో వేడుకలు నిర్వహించారు.

# లేబర్ సెల్ శేరిలింగంపల్లి అధ్యక్షులు మాదిరెడ్డి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో

# 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



శేర్లింగంపల్లి (ప్రజాబలం ప్రతినిధి నరేష్) ఆగస్టు 15 శ్రామిక శక్తి అవార్డ్ గ్రహీత టి పి సి సి లేబర్ సెల్ అధ్యక్షులు మాదిరెడ్డి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో హైదర్ నగర్ లోని రామ్ నరేష్ నగర్ కాలనీ లో గల వారి కార్యాలయం వద్ద 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా టి పి సి సి లేబర్ సెల్ తెలంగాణ రాష్ట్ర వైస్ చైర్మన్ నల్లా సంజీవరెడ్డి, టి పి సి సి లేబర్ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వీరమళ్ళ వీరేందర్ గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ టి పి సి సి లేబర్ సెల్ జనరల్ సెక్రటరీ ముద్దంగుల తిరుపతి లు జెండా వందన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టి పి సి సి లేబర్ సెల్ శేరిలింగంపల్లి అధ్యక్షులు మాదిరెడ్డి మోహన్ రెడ్డి తోపాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు తమ్మలి మాణిక్యం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మేరుగు శ్రీనివాస్ రావు, మోహన్ రెడ్డి, సూర్య నారాయణ రెడ్డి శేరిలింగంపల్లి నియోజకవర్గం లేబర్ సెల్ జనరల్ సెక్రటరీ నాగరాజు, 121 డివిజన్ టి పి సి సి లేబర్ సెల్ ప్రెసిడెంట్ ఎసారపు కృష్ణ, 122 డివిజన్ లేబర్ సెల్ ప్రెసిడెంట్ పోసాని శ్రీనివాస్ రావు, 123 ఉమ్మడి హైదర్ నగర్ డివిజన్ లేబర్ సెల్ జనరల్ సెక్రటరీ అశోక్ యాదవ్ , 124 డివిజన్ లేబర్ సెల్ ప్రెసిడెంట్ రవి లతో జి హెచ్ ఎం సి పారిశుధ్య కార్మికులు స్థానిక ప్రజలు ఈ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో పాల్గొన్నారు. దేశ స్వతంత్ర్యం కోసం పోరాడి స్వాతంత్ర్యం ను సాధించిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ వక్తలు వారి పోరాట స్ఫూర్తి నీ కొనియాడారు. అలాగే లేబర్ హక్కుల కోసం, వారి సంక్షేమము కోసం టి పి సి సి లేబర్ సెల్ అంకిత భావంతో పని చేస్తుందని దానికి శేరిలింగంపల్లి టిపిసిసి శేరిలింగంపల్లి లేబర్ సెల్ ప్రెసిడెంట్ మాదిరెడ్డి మోహన్ రెడ్డి ఎల్లవేళలా అందుబాటు లో ఉండి సేవలందిస్తారని ఈ సందర్భంగా వారు తెలిపారు.

# నీటిపారుదల శాఖ కార్యాలయంలో

# రెపరెపలాడిన మువ్వన్నెల జెండా.



ఖమ్మం/తల్లాడ ఆగస్టు15 ప్రజాబలం: భారతదేశపు 80 వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని తల్లాడ పలు కార్యాలయాలలో మువ్వన్నెల జెండా ఆవిష్కరించారు. తల్లాడ కేంద్రంలోని నీటిపారుదల శాఖ కార్యాలయంలో డిఈ ఝాన్సీ చేతుల మీదుగా జెండాను ఆవిష్కరించారు. అనంతరం డిఈ ఝాన్సీ మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్రం పొందిన విధానాన్ని తెలియజేశారు. స్వాతంత్రం కోసం ఎందరో మహానీయులు చేసిన త్యాగాలను మరణాలను గుర్తు స్వాతంత్రం కోసం ప్రాణాలు అర్పించిన వారికి నివాళులర్పించారు. తన సిబ్బందికి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈ లు నవ్య, సునీత, సింధు, సిబ్బంది రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయంలో

# ఘనంగా పంద్రాగస్టు వేడుకలు.

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన సుడా చైర్మన్ పువ్వాళ్ళ, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి స్వర్ణకుమారి, మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి

ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆగస్టు 15 ప్రజాబలం:పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయంలో.. శనివారం ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్ ఆవిష్కరించగా..టిపిసిసి ప్రధాన కార్యదర్శి మద్దినేని స్వర్ణకుమారి, రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి తదితర కాంగ్రెస్ నాయకులు హాజరయ్యారు.



ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి ఎంతో కృషి చేస్తోందని అన్నారు. ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి నిరంతరం ప్రజల సంక్షేమానికి పాటుపడుతున్నారని తెలిపారు.



ఏడు నియోజకవర్గాల పరిధిలో పర్యటిస్తూ.. అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. పార్లమెంట్ సమావేశాల్లో పలు అంశాలపై ఉభయ జిల్లాల సమస్యలను లేవనెత్తుతూ, కేంద్రమంత్రులను కలిసి విజ్ఞప్తి చేస్తూ..కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు మంజూరయ్యేలా చూస్తున్నారని చెప్పారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా.. ప్రజలంతా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలని, భిన్నత్వంలో ఏకత్వాన్ని కాపాడుకుందామని ఈ సందర్భంగా..నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొప్పుల చంద్రశేఖర్, ప్రతిభా రెడ్డి, పట్టాభి, మియా భాయ్, ఇమామ్, గోనె భుజంగ రెడ్డి, ఎనిగళ్ళ నాగేశ్వరరావు, గడ్డం శ్రీకళా రెడ్డి, మాజీద్, గౌస్, ఉమర్, ఉమా గౌడ్, నరసింహారావు, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల బాధ్యులు, ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.





**నిజాంపేట్ మండల ప్రజాబలం ప్రతినిధి:** నిజాంపేట మండలంలో ని వంజరి సంఘంలో నిజాంపేట్ వంజరి సంఘం అధ్యక్షులు జిట్టిసాదాశివలింగం ఆధ్వర్యంలో తెలంగాణా స్టేట్ వైస్ ప్రెసిడెంట్ వై.వేంకటేషం మరియు వంజరి సంఘ సభ్యుల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా జాతీయ పతాక ఆవిష్కరణ జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రజాబలం తెలుగు దినపత్రిక రిపోర్టర్ వై.అంజయ్య ,కె.ప్రభాకర్,ఎం.లక్ష్మయ్య ,ఎం.అంజయ్య,ఎ.రాజు(సెక్రటరీ),జె.నిహార్,ఎదుగని శ్రీనివాస్,ఎం.ప్రమోద్,ఎం.ప్రభాకర్,ఎం.రాంచందర్, మిగతా వంజరిసంఘ సభ్యులు స్వాతంత్ర్య దినోత్సవాన్ని రంగరంగ వైభవంగా జరుపుకోవడం జరిగింది.

# తల్లాడలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### జాతీయ జెండాను ఆవిష్కరించిన సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు
### స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలి సర్పంచ్




**ఖమ్మం/తల్లాడ,ఆగస్టు15 ప్రజాబలం:** తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు దేశభక్తి, జాతీయ స్ఫూర్తితో ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన వేడుకల్లో సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు జాతీయ జెండాను ఆవిష్కరించి జెండాకు వందనం చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఎందరో స్వాతంత్ర్య సమరయోధులు చేసిన త్యాగాలు, పోరాటాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని అన్నారు. వారి త్యాగాలను ఎప్పటికీ మరువకూడదని, దేశాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవం కేవలం వేడుకగా కాకుండా దేశం పట్ల మన బాధ్యతను గుర్తుచేసే పర్వదినంగా భావించాలని అన్నారు.తల్లాడ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు తల్లాడ మేజర్ గ్రామపంచాయతీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజల సమన్వయంతో కృషి చేస్తామని సర్పంచ్ తెలిపారు. గ్రామంలో పారిశుధ్యం, తాగునీరు, రహదారులు, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తామని పేర్కొన్నారు. పరిశుభ్రమైన, అభివృద్ధి చెందిన తల్లాడ నిర్మాణానికి ప్రజల సహకారం ఎంతో అవసరమని అన్నారు.

జాతీయ జెండా ఆవిష్కరణ

అనంతరం దేశభక్తి నినాదాలు, జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. స్వాతంత్ర్య దినోత్సవ ప్రాధాన్యతను పలువురు నాయకులు వివరించారు. గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అంబటి శ్రీధర్ రాజు, ఎంపీవో తల్లాడ ఈవో హరికృష్ణ, నాయకులు రెడ్డెం వీర మోహన్ రెడ్డి, ధూపాటి భద్రరాజు, దగ్గుల శ్రీనివాసరెడ్డి, గుంటుపల్లి వెంకటయ్య, రాయల రాము, గొడుగునూరి లక్ష్మారెడ్డి, పొట్టేటి జనార్ధన్ రెడ్డి, ధూపాటి శ్రీనివాసరాజు, దగ్గుల రాజశేఖర్ రెడ్డి, రెడ్డెం రామకృష్ణ రెడ్డి, వేమిరెడ్డి చిన్నకృష్ణ రెడ్డి, షేక్ ఈసుబ్, కొమ్మినేని రామయ్య, కంచెపోగు వెంకటేశ్వర్లు, ముకర ప్రసాద్, మొక్క బసవయ్య, చల్లా నాగులు, కిషోర్ రెడ్డి, ధూపాటి నాగరాజు, ముకర దొనేష్, పెరిక కిరణ్ కుమార్, సంఘసాని శ్రీనివాసరావు, పెరిక స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు. గ్రామపంచాయతీ సిబ్బందిలు వార్డు మెంబర్స్ ప్రజాప్రతినిధులు, నాయకులు, యువత, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు.

## ఘనంగా 80వ జాతీయ జెండా ఆవిష్కరణ రామంతాపూర్ వెంకట్‌రెడ్డి నగర్ డివిజన్ లో కరిపే శంకర్ వంజరి ఆధ్వర్యంలో వేడుకలు




రామంతాపూర్: రామంతాపూర్ పరిధిలోని వెంకట్‌రెడ్డి నగర్ డివిజన్ లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా, ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. ప్రముఖ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కరిపే శంకర్ వంజరి ఆధ్వర్యంలో స్థానిక కాలనీవాసుల సమక్షంలో మువ్వన్నెల జాతీయ జెండాను ఘనంగా ఆవిష్కరించారు. జెండా ఆవిష్కరణ అనంతరం జాతీయ గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా కరిపే శంకర్ వంజరి మాట్లాడుతూ... దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. యువత దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని, సమాజ సేవలో ముందుండాలని ఆకాంక్షించారు. అనంతరం స్థానిక ప్రజలకు, చిన్నారులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ ముఖ్య నాయకులు, అంజన్న, వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్ గుప్త, వెంకటేష్, శివ రామకృష్ణ, జనార్ధన్, సంతోష్ కుమార్, రఘునందన్, ప్రభాకర్, శివ కుమార్, మాజీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కరిపే అనిల్ కుమార్ వంజరి, నాగచైరీ, యువకులు మరియు పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు.




**నిజాంపేట్ మండల ప్రజాబలం ప్రతినిధి:** నిజాంపేట మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా నిజాంపేట్ సర్పంచ్ చల్మేటీ నరేందర్ , ఉపసర్పంచ్ గెరిగంటిబాబు మరియు గ్రామపంచాయతీ వార్డు మెంబర్లు గ్రామ పంచాయతీ పారిశుద్య కార్మికులకు ఉచిత చీరలు పంపీణీ చేయుచున్న దశ్యాలు

## సంజోష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఆగస్టు 15 ఏటూరునాగారం**ఈరోజు హైదరాబాద్ లోని శంకర కంటి ఆసుపత్రికి మన ములుగు జిల్లా నుంచి హీరోగా ఎదిగిన సంజోష్ సేవ భావంలో ముందుకు దూసుకెళ్తున్నారు సేవా కార్యక్రమాలు చేయాలని దృఢ సంకల్పంతో ఇటీవల కంటి ఆపరేషన్లు చేయించుకున్న 70 మంది పేషెంట్ల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

వారితో ఆప్యాయంగా మాట్లాడుతూ, ప్రతి ఒక్కరినీ పలకరించి ధైర్యం చెప్పారు.

అలాగే, ఆపరేషన్ చేయించుకున్న ప్రతి ఒక్కరికీ తన సంజోష్ ఫౌండేషన్ తరఫున కంటి అద్దాలను స్వయంగా అందజేస్తానని సంజోష్ మాట ఇచ్చారు.

ఈ సేవా కార్యక్రమం కోసం ఏటూరునాగారం సాయిబాబా టెంపుల్ చైర్మన్ ప్రభాకర్ గారి కృషి, పట్టుదల ఎంతో అభినందనీయం. త్వరలోనే సాయిబాబా టెంపుల్‌లో ఈ 70 మందికి కంటి అద్దాలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

అవసరమైన వారికి అండగా నిలవడం, సేవా కార్యక్రమాలను కొనసాగించడం తమ సంజోష్ ఫౌండేషన్ లక్ష్యమని సంజోష్ పేర్కొన్నారు.

అదేవిధంగా, దేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు సంజోష్ తెలియజేశారు.

## తల్లాడలో ఘనంగా సండ్ర వెంకటవీరయ్య జన్మదిన వేడుకలు
## కేక్ కట్ చేసిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు



**ఖమ్మం/తల్లాడ ఆగస్టు15 ప్రజాబలం:**సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సండ్ర వెంకటవీరయ్య జన్మదిన వేడుకలను తల్లాడ పట్టణంలో బీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. సుమారు వెయ్యి మంది కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.

ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు సండ్ర వెంకటవీరయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన వారికి పులిహోర పంపిణీ చేశారు. వేడుకల సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది.

కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని సండ్ర వెంకటవీరయ్యకు శుభాకాంక్షలు తెలిపారు.

## అయ్యప్ప వినాయక మండపం భూమి పూజ...




**నాగర్ కర్నూల్ ప్రజాబలం ప్రతినిధి:**నాగర్ కర్నూల్ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ అయ్యప్ప కాలనీవాసులు వినాయక మండపం నిర్మాణ భూమి పూజను శనివారం నాడు అయ్యప్ప దేవాలయ ప్రధాన అర్చకులు గవ్వ మఠం విజయ్ కుమార్ భూమి పూజ కాలనీవాసులతో నిర్వహించారు.ఈ సందర్భంగా అయ్యప్ప కాలనీవాసులు మాట్లాడుతూ కాలనీలో నిర్వహించే ప్రతి ఉత్సవం పండుగలను ఈ వినాయక మండపంలో సామూహికంగా నిర్వహించాలని తీర్మానించారు.మంటప నిర్మాణానికి కాలనీవాసులు ఆధ్వర్యంలో వారి ఔదార్యంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాలనీకి ఈ మంటపం ప్రత్యేక గుర్తింపు ఇస్తున్నట్లు తెలిపారు. 2002 నుండి ప్రతి సంవత్సరం పలు సంబరాలను వినాయక చవితి,దసరా దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాలు,భోగి, సంక్రాంతి,అయ్యప్ప వేడుకలు కాలనీవాసులు సామూహికంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మొల్గర జగదీష్, శివ,సురేష్, శ్రీశైలం, వంశీ, శివరాజు,విజయ్,మోహన్,సాయి,పవన్, భరత్,జజుల నరేష్ , పి రాజు,పి.శివ,సత్యం, తిరుపతయ్య,ఈశ్వర్, తైలి శ్రీనివాసులు,బాలరాజు కాలనీవాసులు చిన్నారులు మహిళలు పాల్గొన్నారు.

## మర్పల్లి స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న బి ఆర్ఎస్ నాయకులు

**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 15 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం బి ఆర్ ఎస్ పార్టీ స్థానిక టౌన్ ప్రెసిడెంట్ గఫర్ ఆధ్వర్యంలో మాజీ జెడ్పిటిసి మధుకర్ జెండా ఆవిష్కరించడం జరిగిందని తెలిపారు 80వ స్వతంత్ర దినోత్సవ సంబరాల్లో వివిధ గ్రామాల సీనియర్ నాయకులు యువకులు స్థానికులు మర్పల్లి మండల స్థాయి జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగిందని తెలిపారు జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ గఫర్ ,మాజీ జెడ్పిటిసి మధుకర్ ,మాజీ వైసీపీ మోహన్ రెడ్డి ,యూత్ మండల అధ్యక్షులు మధుకర్ ,ప్రముఖ వ్యాపారవేత సీనియర్ నాయకులు శ్రీకాంత్ ,డైరెక్టర్ సోహెల్ షరీఫ్, రవి ,రాజు ,శ్రీనివాస్ ,సుధాకర్ , యువకులు పాల్గోన్నారు

# సంగారెడ్డిలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు...

**సంక్షేమం,అభివృద్ధి,సామాజిక న్యాయమే ప్రభుత్వ పాలన లక్ష్యం**
**మంత్రి దామోదర రాజనర్సింహ**
**స్వయం సహాయక సంఘాలకు రూ.225 కోట్ల రుణాల పంపిణీ**

మహిళా సాధికారతలో భాగంగా స్వయం సహాయక సంఘాల సభ్యులకు రూ.225 కోట్ల విలువైన రుణాల చెక్కును మంత్రి పంపిణీ చేశారు.మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించి, కుటుంబ ఆర్థిక పరిస్థితులను మెరుగుపరుచుకోవడంతో









**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 15(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**పరేడ్ గ్రౌండ్/నెహ్రూ, ఇందిరమ్మ అందించిన సంక్షేమ స్ఫూర్తితో తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయం లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు,రాష్ట్ర ప్రగతిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు,సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో శనివారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు,కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి దామోదర రాజనర్సింహ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు,అనంతరం మంత్రి ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందని, వారి త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు,స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలకు అనుగుణంగా దేశ రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు,రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం,అభివృద్ధి,సామాజిక న్యాయానికి ప్రాధాన్యతనిస్తూ వివిధ కార్యక్రమాలను అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. పేదలు, మహిళలు, రైతులు, యువత, విద్యార్థులు తదితర వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందుతున్నాయని పేర్కొన్నారు,జిల్లాలో అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు,సాధించిన ప్రగతిని వివరించారు.

పాటు, చిన్నతరహా వ్యాపారాలు,ఉపాధి కార్యక్రమాలను చేపట్టి అభివృద్ధి చెందాలని మంత్రి ఆకాంక్షించారు,స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అద్భుతంగా ప్రదర్శనలు ఇచ్చిన విద్యార్థులను మంత్రి దామోదర రాజనర్సింహ ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు,ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి, అదనపు కలెక్టర్లు సంగీత, పాండు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య,ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు,పోలీసు అధికారులు, ఉద్యోగులు,విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జాతీయ జెండా పండుగ




**గండిపేట మండలం ప్రజాబలం ప్రతినిధి 15 ఆగస్టు 2026**ఏ దేశమెగినా ఎందుకాలిడినా, ఏ పీఠమెక్కినా ఎవ్వరెమనినా, పొగడరా ! నీ తల్లి భూమి భారతిని, నిలుపరా ! నీ జాతి నిండు గౌరవము, ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ శనివారం రోజున సాయిరామ్ కాలనీ, లాలమ్మ గార్డెన్ పైప్ లైన్ రోడ్డు కూడలిలో భారత రాష్ట్ర సమితి పార్టీ మణికొండ, నెక్నంపూర్ స్థానిక నాయకులు కలసి కట్టుగా తలపెట్టిన భారత జాతీయ జండా వందన కార్యక్రమంనకు పార్టీ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకురాళ్లు, పార్టీ స్థానిక అభిమానులు తదితరులు హాజరై కార్యక్రమంను జయప్రదం గావించినారు.

## 108 సేవల్లో అత్యుత్తమ ప్రతిభకు సత్తుపల్లి కృష్ణకు ప్రశంస పత్రం.



**సత్తుపల్లి, ప్రజాబలం ప్రతినిధి ఆగస్టు 15:**80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఖమ్మంలో నిర్వహించిన అధికారిక కార్యక్రమంలో 108 అత్యవసర సేవల్లో ఖమ్మం జిల్లాస్థాయిలో అత్యుత్తమ సేవలు అందించిన సత్తుపల్లి 108 ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ గొల్లమందల కృష్ణను ఘనంగా అభినందించారు.అత్యవసర సమయాల్లో బాధితులకు సకాలంలో వైద్య సహాయం అందిస్తూ, 108 సేవల్లో విశేష ప్రతిభ కనబరిచినందుకు తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఖమ్మం జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకర్ చేతుల మీదుగా కృష్ణ ప్రశంస పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా సత్తుపల్లి ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ బి. సురేష్ నారాయణ, 108 సర్వీస్ ప్రోగ్రాం మేనేజర్ షేక్ నజీరుద్దీన్, 108 సర్వీస్ జిల్లా మేనేజర్ ఆలేటి ప్రణయ్ కుమార్ కృష్ణను ప్రత్యేకంగా అభినందించారు.అత్యవసర పరిస్థితుల్లో ప్రజల ప్రాణాలను కాపాడేందుకు అంకితభావంతో పనిచేసిన కృష్ణకు లభించిన ఈ గుర్తింపు సత్తుపల్లి ప్రాంతానికి గర్వకారణంగా నిలిచింది.

# జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు**





**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఆగస్టు 15 ములుగు**80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో శనివారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులకు, సిబ్బందికి, విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగాలు చేసిన మహనీయుల సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని దేశాభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి అంకితభావంతో కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని తెలిపారు.

విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని, భవిష్యత్తులో దేశానికి మంచి పౌరులుగా ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులకు నోట్‌బుక్‌లను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రెవెన్యూ సి.హెచ్. మహేందర్, స్థానిక సంస్థలు జి. సంపత్ రావు, ఆర్డీఓ కృష్ణవేణి, డిఆర్ఓ రవికుమార్,జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి షా ఫైజల్ హుస్సేనీ, జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి, జిల్లా పౌర సంబంధాల అధికారి ఎం.డి. రఫిక్, కలెక్టరేట్ ఏఓ రాజ్ కుమార్, కలెక్టరేట్ విభాగాల పర్యవేక్షకులు, కలెక్టరేట్ కాంప్లెక్స్ పరిధిలోని వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పైలాన్ ప్రత్యేక కథనం

**ములుగు నుంచి తొలి అడుగు.. కొత్త అధ్యాయానికి నాంది.**
**రాష్ట్ర గ్రామీణ రహదారుల అభివృద్ధికి ములుగు జిల్లా వేదిక.**
**రూ.16,007 కోట్ల భారీ ప్రణాళికకు 16న శ్రీకారం.**
**2,145 రహదారులు.. 7,448 కిలోమీటర్ల మేర అభివృద్ధి.**
**పైలాన్ ఆవిష్కరించనున్న**
**రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి.**

**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఆగస్టు 15 ములుగు** రాష్ట్ర గ్రామీణ రవాణా రంగంలో సరికొత్త అధ్యాయానికి ములుగు జిల్లా వేదిక కానుంది. గ్రామాలు, మండల కేంద్రాలు, ప్రధాన రహదారుల మధ్య మెరుగైన అనుసంధానం కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టనున్న భారీ రహదారి అభివృద్ధి కార్యక్రమానికి

ఈ నెల 16న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ములుగు నుంచి శ్రీకారం చుట్టనున్నారు. సుమారు రూ.16,007 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఈ కార్యక్రమానికి గుర్తుగా ములుగు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పైలాన్‌ను ముఖ్యమంత్రి ఆవిష్కరించనున్నారు.

రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో రవాణా వ్యవస్థను బలోపేతం చేసేందుకు తొలి దశలో 2,145 రహదారులను సుమారు 7,448 కిలోమీటర్ల మేర అభివృద్ధి చేయనున్నారు. గ్రామ పంచాయతీల నుంచి మండల కేంద్రాలకు, అక్కడి నుంచి ప్రధాన రహదారులకు నిరంతర అనుసంధానం కల్పించేలా ఈ ప్రణాళికను రూపొందించారు. గ్రామీణ రవాణా వ్యవస్థను సమూలంగా మార్చడంతో పాటు పల్లెల నుంచి పట్టణ ప్రాంతాల వరకు మెరుగైన రహదారి అనుసంధానం కల్పించాలనే దూరదృష్టితో ప్రభుత్వం బృహత్తర కార్యాచరణకు రూపకల్పన చేసింది. ప్రతి గ్రామాన్ని మండల కేంద్రంతో రెండు వరుసల రహదారి తో, మండల కేంద్రాన్ని జిల్లా కేంద్రంతో నాలుగు వరుసల రహదారి తో, జిల్లా కేంద్రాన్ని రాష్ట్ర కేంద్రంతో ఆరు వరుసల రహదారి తో అనుసంధానించాలన్నది ప్రభుత్వ లక్ష్యం.

పంచాయతీరాజ్ పరిధిలోని రహదారులను పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో అభివృద్ధి చేసేలా ప్రణాళిక రూపొందించారు. ప్రభుత్వం, బ్యాంకులు, నిర్మాణ సంస్థల భాగస్వామ్యంతో ఆర్థిక వనరులను సమకూర్చుకొని ఈ భారీ రహదారి




కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో కార్యరూపంలోకి తీసుకురానున్నారు.

మెరుగైన రహదారులు గ్రామీణ ప్రజల జీవన విధానంలో ప్రత్యక్ష మార్పు తీసుకురానున్నాయి. రైతులు తమ పంటలను మార్కెట్లకు సులభంగా తరలించుకోవడం, విద్యార్థులు విద్యాసంస్థలకు సౌకర్యవంతంగా చేరుకోవడం, అత్యవసర పరిస్థితుల్లో వైద్య సేవలు వేగంగా అందుకోవడం, ఉపాధి అవకాశాలు విస్తరించడం వంటి అనేక ప్రయోజనాలు కలుగనున్నాయి.

ముఖ్యంగా అటవీ, గిరిజన ప్రాంతాలు అధికంగా ఉన్న ములుగు వంటి జిల్లాలకు మెరుగైన రహదారి అనుసంధానం అభివృద్ధికి కీలకంగా మారనుంది. రహదారుల నిర్మాణాన్ని హైబ్రిడ్ యాన్యుటీ విధానంలో చేపట్టనున్నారు. నిర్మాణ వ్యయంలో ప్రభుత్వం, నిర్మాణ సంస్థలు భాగస్వామ్యం కానుండగా, పనులు పూర్తయిన అనంతరం కూడా నాణ్యతకు ప్రాధాన్యం ఇచ్చేలా దీర్ఘకాలిక నిర్వహణ విధానాన్ని అమలు చేయనున్నారు. నిర్మాణం పూర్తయిన తర్వాత 15 సంవత్సరాల పాటు సంబంధిత నిర్మాణ సంస్థలే రహదారుల నిర్వహణ బాధ్యతలు చేపట్టేలా ప్రణాళిక రూపొందించారు. దీంతో రహదారుల నిర్మాణంతో పాటు వాటి నాణ్యత, మన్నికకు కూడా భరోసా కలగనుంది.

ఈ బృహత్తర రహదారి అభివృద్ధి కార్యక్రమానికి ములుగు జిల్లా వేదిక కావడం ప్రత్యేక ప్రాధాన్యం సంతరించుకుంది. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ప్రాతినిధ్యం వహిస్తున్న ములుగు నియోజకవర్గం నుంచే, ఆమె శాఖకు సంబంధించిన రాష్ట్రస్థాయి ప్రతిష్ఠాత్మక కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుండటం విశేషం.

అటవీ, గిరిజన, ఏజెన్సీ ప్రాంతాలు అధికంగా ఉన్న ములుగు జిల్లాను ప్రారంభ వేదికగా ఎంపిక చేయడం ద్వారా మారుమూల ప్రాంతాల రహదారి అనుసంధానానికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యం స్పష్టమవుతోంది. గ్రామీణ, గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి మెరుగైన రహదారులే కీలకమన్న లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన ఈ మహత్తర కార్యక్రమం ములుగు నుంచే ప్రారంభం కావడం జిల్లాకు గర్వకారణంగా నిలవడంతో పాటు, ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధికి మరింత ఊతమివ్వనుంది.

# ములుగులో మిన్నంటిన దేశభక్తి..

## అట్టహాసంగా స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు

**చిన్నారుల ప్రదర్శనల్లో వెల్లివిరిసిన జాతీయ స్ఫూర్తి.**

**ములుగుత్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన**

**రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రి దనసరి అనసూయ సీతక్క.**

**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఆగస్టు 15** శనివారం ములుగు జిల్లా కేంద్రంలోని తంగేడు మైదానం లో నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు దేశభక్తి, జాతీయ స్ఫూర్తి







వెల్లివిరిసేలా అట్టహాసంగా జరిగాయి. వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి దనసరి అనసూయ సీతక్క త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, జిల్లా ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా మంత్రి జిల్లా ప్రగతి నివేదికను వివరిస్తూ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. జిల్లాలో వివిధ రంగాల్లో సాధించిన ప్రగతిని వివరించారు.

అనంతరం స్వాతంత్ర సమరయోధులను ఘనంగా సత్కరించారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి మంత్రి ప్రశంస పత్రాలను అందజేసి అభినందించారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో, జెడ్ పి హెచ్ ఎస్ ములుగు,పి ఎం శ్రీ టీ జి ఎం ఎస్ బండారుపల్లి,బ్రహ్మణి విద్యాలయం,టీ జి ఎస్ డబ్ల్యు ఆర్ ఎస్ జె సి (బాలికల) ములుగు,బాలసదనం చిన్నారుల, విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి, జాతీయ సమైక్యతను చాటిచెప్పే సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్నారుల ప్రదర్శనలు ఆహూతులను అలరించడంతో పాటు ప్రతి ఒక్కరిలో దేశభక్తి భావాన్ని పెంపొందించాయి. విద్యార్థులను మంత్రి, జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు.

అనంతరం వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రదర్శన స్టాళ్లను మంత్రి సందర్శించారు.

ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, డీఎఫ్ఓ వికాస్ మీనా, అదనపు కలెక్టర్లు సీహెచ్ మహేందర్ జి, సంపత్ రావు, అదనపు ఎస్పీ సదానందం, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మున్సిపాలిటీ చైర్పర్సన్ చింతనిప్పుల చంద్రకళ, ఆర్డీవో కృష్ణవేణి, డీఆర్వో రవికుమార్, ఆత్మ కమిటీ ములుగు డివిజన్ చైర్మన్ రవీందర్ రెడ్డి, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆధారం కోల్పోయిన కుటుంబాలకు ఆర్థిక భరోసా.

**నిరుపేద కుటుంబాలకు చేయూతగా ఎన్ఎఫ్బీఎస్ పథకం.**

**1,318 కుటుంబాలకు రూ.2.39 కోట్ల ఆర్థిక సహాయం.**

**765 మహిళా సంఘాలకు రూ.72.50 కోట్ల**

**బ్యాంక్ లింకేజీ రుణాలు.**

**లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన ::**

**రాష్ట్ర పంచాయతీరాజ్, మంత్రి దనసరి అనసూయ సీతక్క.**

**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఆగస్టు 15** జిల్లా హెడ్ కోటర్ శనివారం తంగేడు మైదానంలో నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్ కింద కుటుంబానికి ప్రధాన ఆర్థిక ఆధారంగా ఉన్న వ్యక్తిని





కోల్పోయిన ములుగు జిల్లాలోని 1,318 నిరుపేద కుటుంబాలకు మొత్తం రూ.2 కోట్ల 39 లక్షల ఆర్థిక సహాయం, 765 మహిళా స్వయం సహాయక సంఘాలకు రూ.72 కోట్ల 50 లక్షల బ్యాంక్ లింకేజీ రుణాలకు సంబంధించిన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ, కుటుంబానికి ఆర్థిక ఆధారంగా ఉన్న వ్యక్తిని కోల్పోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలిచేందుకు నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. మహిళల ఆర్థిక స్వావలంబన, స్వయం సహాయక సంఘాల బలోపేతమే లక్ష్యంగా బ్యాంక్ లింకేజీ రుణాలను అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ ఆర్థిక సహాయం ద్వారా మహిళా సంఘాలు తమ జీవనోపాధి కార్యకలాపాలను విస్తరించుకొని, కుటుంబ ఆదాయాన్ని పెంచుకోవడంతో పాటు ఆర్థికంగా మరింత స్వయం సమృద్ధి సాధించాలని లబ్ధిదారులకు సూచించారు.

## వరుసగా 13వ సారి జెండా ఎగరేసిన మోడీ

న్యూఢిల్లీ, ఆగస్టు 15, (న్యూస్ పల్స్) భారతదేశ 80వ స్వాతంత్ర్య వేడుకల్లో ఎర్రకోట బురుజుల నుంచి వరుసగా 13వ సారి జాతినుద్దేశించి ప్రసంగించి, అత్యధికసార్లు ప్రసంగించిన కాంగ్రెసేతర ప్రధానిగా ఒక కొత్త రికార్డును నెలకొల్పారు.2014లో ప్రధానిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ప్రతి ఏటా ఎర్రకోటపై జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న సంప్రదాయాన్ని మోదీ కొనసాగిస్తున్నారు. కార్యక్రమం ఖరారైన షెడ్యూల్ ప్రకారం, ప్రధాని మోదీ ఎర్రకోటకు చేరుకున్న వెంటనే త్రివర్ణ పతాకాన్ని ఎగురవేస్తారు. అనంతరం సైన్యం 21 తుపాకులతో గౌరవ వందనం సమర్పించింది. హెలికాప్టర్ ద్వారా పూల వర్షం కురిపించడం ఈ వేడుకల్లో భాగంగా ఉంటుంది. ఆ తర్వాత ప్రధాని మోదీ దేశ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు దేశ ప్రగతి, సాధించిన విజయాలు, భవిష్యత్ దార్శనికతను తన ప్రసంగంలో వివరించారు.స్వాతంత్ర్య వేడుకలకు ఒక ప్రత్యేకత ఉంది. జాతీయ గేయం 'వందేమాతరం'కు 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా వేడుకల్లో దీనికి ప్రముఖ స్థానం కల్పించారు.

# న్యూ లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు






**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆగస్టు 15 ప్రజాబలం:** న్యూ లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో 80 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు దేశభక్తి గేయాలతో సాంస్కృతిక కార్యక్రమాలతో, చిన్నారులు ప్రదర్శించిన స్వతంత్ర సమరయోధుల వేషధారణలతో ఘనంగా జెండా పండుగను కరస్పాండెంట్ డాక్టర్ పి. భూమేష్ రావు, డైరెక్టర్ కుర్రా సుమన్ , లగడపాటి ప్రభాకర్ ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ పి. భూమేష్ రావు జెండా ఆవిష్కరణ గావించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కరస్పాండెంట్ పి. భూమేష్ రావు, డైరెక్టర్స్ కుర్రా సుమన్,లగడపాటి ప్రభాకర్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ఎంతోమంది దేశ నాయకులు వారి ప్రాణాలను ప్రణంగా పెట్టి దేశానికి స్వాతంత్ర్యం తీసుకోచ్చారని అటువంటి దేశ నాయకుల త్యాగాలను స్మరించుకొని విద్యార్థులందరూ స్వేచ్ఛాయుతంగా, బాధ్యతాయుతంగా మెలుగుతూ భారతదేశానికి భవిష్యత్తు రూపకర్తలు అవ్వాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ భూమేష్ రావు, డైరెక్టర్స్ కుర్రా సుమన్, లగడపాటి ప్రభాకర్ మరియు ప్రిన్సిపల్స్ షాజీ మాథ్యూ, భువన ప్రసాద్ ,ఎ ఓ నరసింహరావు,ఉపాధ్యాయులువిద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధిలో తెలంగాణ సర్కార్ మార్క్.

**పాలేరు పురోగతిలో పొంగులేటి ప్రస్థానం**

**మంత్రి క్యాంపు కార్యాలయంలో ఘనంగా**

**స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు**

**నూతి సత్యనారాయణ గౌడ్**



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆగస్టు 15 ప్రజాబలం:** ప్రజాక్షేమమే పరమావధిగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రికార్డు స్థాయి పాలన అందిస్తోందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దినేని బేబీ స్వర్ణకుమారి పేర్కొన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో శనివారం వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. క్యాంపు కార్యాలయ ఇన్ఛార్జి తుంబూరు దయాకర్‌రెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సత్యనారాయణ గౌడ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

సంక్షేమ శకంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచే పేదల ముఖాల్లో చిరునవ్వులు పూయిస్తోందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలతో ప్రతి కుటుంబానికి ఆర్థిక ఊరటనిచ్చిన ఘనత ఈ ప్రభుత్వానిదేనన్నారు. తాజాగా శనివారం నుంచే లబ్ధిదారులకు ఉచిత స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి శ్రీకారం చుట్టడం రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ నిబద్ధతకు అద్దం పడుతోందన్నారు.

పొంగులేటి నాయకత్వంలో సరికొత్త శకం..

రికార్డు స్థాయిలో ఇందిరమ్మ ఇండ్లు

రాష్ట్ర ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తన మార్క్ పాలనతో దూసుకుపోతున్నారని నాయకులు ప్రత్యేకంగా కొనియాడారు. రాష్ట్రవ్యాప్తంగా నిరుపేదల సొంతింటి కలను నిజం చేసే 'ఇందిరమ్మ ఇండ్లు', భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే 'భూభారతి' పథకాలను పొంగులేటి తన సమర్థవంతమైన నాయకత్వంతో దిగ్విజయంగా పరుగులు తీయిస్తున్నారని ప్రశంసించారు. ముఖ్యంగా పాలేరు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే మోడల్‌గా తీర్చిదిద్దేందుకు శ్రమిస్తున్నారని స్పష్టం చేశారు. మౌలిక వసతులైన సీసీ రోడ్లు, డ్రెయిన్లు, విద్యుత్ సౌకర్యాలతో పాటు విద్యా, వైద్య రంగాలకు ఊపిరిపోస్తూ నియోజకవర్గ ముఖచిత్రాన్ని పూర్తిగా మార్చివేశారని తెలిపారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా కోట్లాది రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జరుపుకోవడం పొంగులేటి దార్శనికతకు నిదర్శనమన్నారు.ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ ఛైర్మన్ చావా శివరామకృష్ణ, ఏదులాపురం మున్సిపాలిటీ 6వ వార్డు కౌన్సిలర్ వేమిరెడ్డి శివదేవి వెంకట్‌రెడ్డి, నాయకులు ప్రతిభా రెడ్డి, షాహెలా జావేద్, మద్ది మల్లా రెడ్డి, మంగీలాల్, అర్వపల్లి శివకుమార్, లింగాల రవికుమార్, శ్రీకళా రెడ్డి, తిరుపతమ్మ, రమాదేవి, పద్మజా రెడ్డి, పద్మ, దుంపల రవి, ప్రతాపనేని రఘు, బట్టపోతుల సతీష్, పంతులు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్యం హక్కులతో పాటు బాధ్యతను కూడా గుర్తు చేస్తుంది

## బాధ్యత గల పౌరులుగా ఎదగాలి:ఎంవిఐ రాజశేఖర్.



**సత్తుపల్లి, ప్రజాబలం ప్రతినిధి ఆగస్టు 15:** ఎంతోమంది త్యాగమూర్తుల త్యాగాల ఫలితమే భారత స్వాతంత్ర్యమని సత్తుపల్లి మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ అన్నారు. స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడిపై ఉందని పేర్కొన్నారు.

సత్తుపల్లి విశ్వశాంతి విద్యాలయంలో శనివారం నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పాఠశాల ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు అధ్యక్షతన కార్యక్రమం జరిగింది.

రాజశేఖర్ మాట్లాడుతూ.. "స్వాతంత్ర్యం అంటే కేవలం హక్కులు అనుభవించడం కాదు.. బాధ్యతలను నిర్వర్తించడం కూడా" అని అన్నారు. దేశ భవిష్యత్తు విద్యార్థుల విజయాల్లోనే ఉందని, మంచి మార్కులతో పాటు మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు.

సమాజం పట్ల బాధ్యత, ఇతరుల పట్ల గౌరవం, క్రమశిక్షణ వంటి విలువలను చిన్ననాటి నుంచే అలవరచుకోవాలని సూచించారు. అప్పుడే స్వాతంత్ర్యానికి నిజమైన సార్థకత చేకూరుతుందని అన్నారు.తల్లిదండ్రులు తమ పిల్లలకు సంపదతో పాటు మంచి విలువలు, ఆలోచనా విధానం, సంస్కారం, వ్యక్తిత్వాన్ని అందించాలని సూచించారు. విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని, విద్యార్థులను మంచి మనుషులుగా మాత్రమే కాకుండా బాధ్యతగల పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు.

కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో విశ్వశాంతి విద్యాలయ యాజమాన్యం సత్యనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com